
ఆనందోత్సాహాలతో న్యూ ఇయర్ వేడుకలు



క్యాంప్ ఆఫీస్‌లో కేక్ కట్ చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ దంపతులు

- కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్న జిల్లా వాసులు
- ఉదయం నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని పూజలు
- పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నిజామాబాద్

20

మంగళవారం 2 జనవరి 2018

సోమవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30.5 । కనిష్ఠం 14.5

గొర్రెలపై

థర్డ్ పార్టీ తనిఖీలు



గొల్ల కుర్మలకు పంపిణీ చేసిన గొర్రెలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ పథకంపై థర్డ్ పార్టీ తనిఖీలకు ఆదేశాలు జారీ చేసింది. గ్రామాలలో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు సామాజిక, ఆర్థిక అధ్యయనాల సంస్థకు బాధ్యతలు అప్పగించింది. ఈ పథకం అమలు తర్వాత గొల్ల కుర్మలలో వచ్చిన మార్పును అంచనా వేయాలని ప్రభుత్వం కోరింది. గొర్రెల కొనుగోలు నుంచి పంపిణీ వరకు ఎక్కడైనా అవినీతి చోటుచేసుకుందా? డబ్బులు చేతులు మారాయా? గొర్రెలు తీసుకున్న లబ్ధిదారులు తర్వాత వాటిని అమ్ముకున్నారా? తదితర అంశాలపై తనిఖీలు నిర్వహించాలని థర్డ్ పార్టీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే అధ్యయనం మొదలుపెట్టిన సెస్ త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందజేయనుంది. ఇదిలా ఉంటే.. థర్డ్ పార్టీ తనిఖీలతో కొంతమంది లబ్ధిదారులు, అధికారులలో ఆందోళన మొదలైంది. సెస్ నివేదిక ఎలా ఇస్తుందో? ఎవరిపై చర్యలుంటాయోనని పలువురు భయాందోళనకు గురవుతున్నారు.

- గొర్రెల యూనిట్ల పంపిణీపై థర్డ్ పార్టీ తనిఖీలు
- సామాజిక, ఆర్థిక అధ్యయనాల సంస్థకు బాధ్యతలు
- పథకం అమలు తర్వాత మార్పులపై అధ్యయనం
- అవకతవకలపైనా దృష్టి సారించనున్న సర్కారు



9

బాలుడి దుర్మరణం



8

- ఆలయంలో ప్రదక్షిణలు చేస్తుండగా విరిగిపడిన కొబ్బరి చెట్టు
- అక్కడికక్కడే మృతిచెందిన బాలుడు మణికంఠ
- ఉప్లూర్ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఘటన
- బతుకుదెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లిన బాలుడి తండ్రి

గల్ఫ్ కార్మికులకు

పన్నుపోటు

- మొదట సౌదీ, ఆ తర్వాత యూఏఈలో వ్యాట్ అమలు చేసేందుకు నిర్ణయం
- ఐదు శాతం విధించనున్న వైనం
- జనవరి 1 నుంచే అమలులోకి..
- ఆందోళనలో వలస కూలీలు
- గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు చేసిన అప్పులు సైతం తీరవని ఆవేదన

.....వివరాలు 9లో




ఆర్మూర్ మండలంలో ఓ పంపుసెట్టు నుంచి పుష్కలంగా వస్తున్న నీరు

24 గంటల నిరంతర విద్యుత్‌పై..

భిన్నాభిప్రాయాలు!

- కోతలు లేకుండా చూడాలని రైతుల విజ్ఞప్తి
- భూగర్భ జల మట్టం మేరకు 12 గంటలు చాలంటున్న కొందరు అన్నదాతలు
- ఉభయ జిల్లాల్లో 2.46 లక్షల పంపుసెట్లకు కొనసాగుతున్న విద్యుత్ సరఫరా
- నిత్యం 13 మిలియన్ యూనిట్ల కరెంటు వినియోగం.. త్వరలో పెరిగే అవకాశం

7

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి సరఫరా చేస్తున్న నిరంతర కరెంటుపై రైతులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరా వల్ల ఉపయోగమేనని కొంతమంది రైతులు తెలపగా, మరికొంతమంది మాత్రం పగటిపూటనే 12 గంటల పాటు ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడుతున్నారు. ఉభయ జిల్లాల్లో 2.46 లక్షల పంపుసెట్లకు విద్యుత్ సరఫరా కొనసాగుతోంది. 13 మిలియన్ యూనిట్ల కరెంట్ వినియోగమవుతోంది.

ఆంధ్రజ్యోతి తరుణి

2

మంగళవారం 2 జనవరి 2018

www.andhrajyothy.com



రాష్ట్ర అవతరణ వేడుకల్లో పురస్కారం అందుకుంటున్న పద్మాసింగ్

- మహిళల సమస్యలతోపాటు సామాజిక సమస్యల పైనా దృష్టి
- ఆమె విశిష్ట సేవలకు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డులు
- నేటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న పద్మాసింగ్

సామాజిక సేవలో వికసించిన పద్మం

బోధన్, జనవరి 1: ఆమె ఓ మామూలు గృహిణి ఆమెకు సామాజిక సేవ అంటే ఎంతో ఇష్టం. సామాజిక సేవపైన ఉన్న అభిమానం ఆమెను అందరి సమస్యలలో పాలు పంచుకునేలా చేసింది. చివరకు ఆమె సామాజిక సేవకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆదర్శ యువతి మండలి పేరిట పదేళ్ల క్రితం ఆమె నాటిన మొక్క నేడు శాఖలుగా విస్తరించి ఆమె సేవలకు రూపం పోసింది. మహిళల సమస్యలు మొదలుకొని అన్ని సామాజిక స్పృహ ఉన్న సమస్యలపై దృష్టి పెట్టింది. పల్స్ పోలియో మొదలుకొని మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు, సిటిజన్ ఫోరాలు, వివక్షకు గురవుతున్న మహిళలకు అండగా నిలిచి వారి సమస్యలలో పాలు పంచుకుంది. సఖీ, షీ టీంలపై అవగాహనలు, పోలీస్ కౌన్సిలింగ్ కేంద్రంలో సభ్యురాలిగా మహిళల సమస్యలపై గళం విప్పి వారికి బాసటగా నిలిచింది. సామాజిక సేవలో వికసించిన పద్మంగా గుర్తింపు పొందింది. ఆమె బోధన్‌కు చెందిన ఆదర్శ యువతి మండలి అధ్యక్షురాలు, సిటిజన్ ఫోరం బోధన్ డివిజన్ కన్వీనర్ పద్మాసింగ్, మహిళల సమస్యల పట్ల, మహిళ సంఘాల సభ్యురాలిగా ఆమె ముందుండి చేసే పోరాటాలు, కుటుంబాలలో వివక్షకు గురై, వరకట్నం, ఇతర సామాజిక రుగ్మతలకు గురైన మహిళలకు బాసటగా నిలుస్తుంది.

పల్స్ పోలియో మొదలుకొని మొక్కలు నాటే వరకు..

పదేళ్లుగా బోధన్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్వచ్ఛంద సేవ సంస్థ తరపున ఆమె నిర్వహిస్తున్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతీ పర్యాయం బస్టాండ్ ఆవరణలో పల్స్ పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేసి రెండుమూడు రోజుల పాటు చిన్నపిల్లలకు బస్టాండ్ ఆవరణలో పోలియో చుక్కలు వేస్తుంది. పల్స్ పోలియో నుంచి మొదలైన ఆమె సేవ కార్యక్రమాలు అన్ని రంగాలకు విస్తరించాయి.



పద్మాసింగ్ (ఫైల్)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేసి వాటిని నాటేలా చేశారు. ఆదర్శ యువతి మండలి పేరిట మహిళ సమస్యలపై గళం విప్పుతూ వస్తుంది. ఈ యువతి మండలి తరపున ఎందరో మహిళలను అక్కున చేర్చుకొని వారి సమస్యలపై పోరాటం చేసి వారికి న్యాయం జరిగేలా చూసింది. నెహ్రూ యువకేంద్రం తరపున నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో ఆమె కీలక పాత్ర పోషిస్తూ వస్తుంది. పోలీస్ శాఖ తరపున నిర్వహించే కౌన్సిలింగ్ కేంద్రంలో మహిళా సంఘం తరపున సభ్యురాలిగా పద్మాసింగ్ సేవలు మరువలేనివి. అన్ని సేవ కార్యక్రమాలలో భాగస్వామురాలు కావడం ఆమెలోని సేవ గుణానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. యేటా స్వచ్ఛంద సంస్థల తరపున మహిళలకు ముగ్గుల పోటీలతో పాటు వినాయక నిమజ్జనం, దుర్గమాత శోభాయాత్రలో ఆదర్శ యువతి మండలి తరపున కోలాటాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే తీరు అందరినీ ఆకట్టుకుంటుంది.

జిల్లా నుంచి జాతీయ స్థాయి వరకు అవార్డులు..

పద్మాసింగ్ ఆదర్శ యువతి మండలి స్వచ్ఛంద సంస్థ పేరిట అందించిన సేవ కార్యక్రమాలకు గాను ఆమె ఎన్నో అవార్డులు, పురస్కారాలు దక్కాయి. నెహ్రూ యువకేంద్రం తరపున జిల్లా స్థాయి అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని రెండు పర్యాయలు అందుకుంది. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నెహ్రూ యువ కేంద్రం పురస్కారాలు అందుకుంది. ఆమె సేవలకు గాను ప్రభుత్వం, ప్రయివేటు ఇతర సంస్థల తరపున అందించిన పురస్కారాలు అనేకమున్నాయి. రాబోయే రోజుల్లో మహిళ సమస్యలపై, సామాజిక అంశాలపై మరింత దీక్షతో పని చేస్తానని ఆమె 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా తెలిపారు.

హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పంపిణీ చేస్తున్న పద్మాసింగ్(ఫైల్)



అంగన్‌వాడీల సేవలను విస్తరిస్తాం

'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో బోధన్ సీడీపీవో లలిత కుమారి



ఆంధ్రజ్యోతి: బోధన్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీల సేవలు ఎలా కొనసాగుతున్నాయి?

సీడీపీవో: బోధన్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీల సేవలు మెరుగ్గా కొనసాగుతున్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతీనెల ప్రాజెక్టు సమావేశాలు, సూపర్‌వైజర్ల మండలాల వారి సమావేశాలు నిర్వహిస్తూ పనితీరును మెరుగ్గా సాగేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: బోధన్ ప్రాజెక్టు పరిధిలో ఏయే మండలాలు కొనసాగుతున్నాయి?

సీడీపీవో: బోధన్ ప్రాజెక్టు పరిధిలోకి వర్ని, రుద్రూరు, కోటగిరి, ఎడపల్లి, రెంజల్, మండలాలతో పాటు బోధన్ పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలు వర్తిస్తాయి. రూరల్, అర్బన్ ప్రాంతం ప్రాజెక్టు పరిధిలో ఉండడంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతూ కేంద్రాల పనితీరును మెరుగు పరుస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: బోధన్ ప్రాజెక్టు పరిధిలో ఎంత మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు?

సీడీపీవో: బోధన్ ప్రాజెక్టు పరిధిలో ఆరు మండలాలు, ఒక అర్బన్ ప్రాంతానికి మొత్తం ఏడుగురు సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారు. 331మంది అంగన్‌వాడీ వర్కర్లు, 331మంది అంగన్‌వాడీ హెల్పర్లు విధులు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో రోజువారి అందాల్సిన సేవలను అందించడంతో పాటు కేంద్రాలు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఏయే పథకాలు కొనసాగుతున్నాయి? ఎలాంటి సేవలను గర్భిణులు, బాలింతలకు అందిస్తున్నారు?

సీడీపీవో: బోధన్ ప్రాజెక్టు పరిధిలో ఆరోగ్య లక్ష్మీ, ప్రీ స్కూల్ యాక్టీవిటి, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మీ, సఖీ షీ టీమ్‌ల కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఆరోగ్య లక్ష్మీ పథకం కింద గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపడుతున్నాం. కేసీఆర్ కిట్ ద్వారా ఉపయోగాలను గర్భిణులకు వివరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలయ్యేలా చూస్తూ ప్రోత్సాహకాల గురించి వివరిస్తున్నాం.

- బోధన్, జనవరి 1

ఆధ్యాత్మికం

గణపతికి బెల్లన్నం నైవేద్యం శ్రేష్ఠమైనది!

నిజామాబాద్ కల్చరల్, జనవరి 1: భక్తుల కోరిన కోరికలు తీర్చే స్వామిగా గణపయ్యకు పేరుంది. గణపయ్యకు భక్తులు ఎన్నో రకాల నైవేద్యాలను సమర్పిస్తుంటారు. అందులో అత్యంత శ్రేష్ఠమైన నైవేద్యంగా బెల్ల అన్నం. బెల్ల అన్నం గణనాథుడికి 22 రోజులపాటు సమర్పిస్తే అనుకున్న పనులు త్వరగా నెరవేరడంతో పాటు పనిలో ఎక్కువ లాభాన్ని పొందవచ్చు. బెల్లన్నాన్ని గణపతికి సమర్పించి దానిని ప్రసాదంగా పది మంది భక్తులకు పంచి అప్పుడు భక్తుడు స్వీకరించారు. గణపతికి నైవేద్యంగానేకాకా హోమంలో క్రతువుగా ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా గణపతి హోమంలో పూర్ణాహుతికి తప్పనిసరిగా హోమక్రతువుగా వినియోగించడం జరుగుతుంది. గణపతి హోమంలో విశేషంగా వినియోగించే బెల్ల అన్నం వల్ల త్వరగా పనులు నెరవేరుతాయి.

లీడర్ వాయిస్

రేషన్ డీలర్లకు కనీస వేతనం ఇవ్వాలి



నిజామాబాద్‌అర్బన్, జనవరి1: రేషన్ డీలర్లు అనేక ఏళ్ళుగా పనిచేస్తున్న వారికి గౌరవ వేతనం ఇవ్వడంలేదు. రేషన్ డీలర్ల కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా రేషన్ డీలర్లకు ప్రతీ నెల 30వేల గౌరవ వేతనం ఇవ్వాలి. అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు హెల్త్ కార్డులు, ఈఎస్, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి.

- పార్ధసారథి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్

బాలికల వసతిగృహం వద్ద సీసీ కెమెరాల తొలగింపు

● వైస్ ఛాన్స్‌లర్ సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలను తొలగించిన అధికారులు

డిచ్‌పల్లి, జనవరి 01: తెలంగాణ విశ్వవిద్యాలయంలో బాలికల వసతిగృహంలో యూనివర్సిటీ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తొలగించాలని విద్యార్థులందరూ ఆదివారం ఆందోళనకు దిగడంతో వైస్‌చాన్స్‌లర్ సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ ఆదేశాల మేరకు బాలికల వసతిగృహం ముందు, గదుల వెంట ఉన్న నాలుగు సీసీ కెమెరాలను అధికారులు తొలగింపజేశారు. విద్యార్థినుల ఆందోళనతో వీసీ, రిజిస్ట్రార్లు దిగిరాక తప్పలేదు. అంతేకాకుండా బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గత రాత్రి విద్యార్థులు ధ్వంసం చేశారు. ఈ సీసీ కెమెరాల ద్వారా ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడమేనని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కొమ్మోజి రమణ విలేకరులకు వివరించారు. యూనివర్సిటీ అధికారులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.


టీయూ బాలుర వసతి గృహంలో విద్యార్థులు ధ్వంసం చేసిన సీసీ కెమెరా

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

డిచ్‌పల్లి, జనవరి 01: తెలంగాణ వ్యాప్తంగా 31 జిల్లాలలో నేటి నుంచి రైతాంగానికి నూతన సంవత్సర కానుకగా 24గంటల పాటు విద్యుత్ సరఫరాను వ్యవసాయ పంటలకు ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పాలిట ప్రత్యక్ష దైవం అని పేర్కొంటూ సోమవారం డిచ్‌పల్లిలో, తెలంగాణ విశ్వవిద్యాలయంలో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతాంగానికి విద్యుత్ సరఫరా చేయడంలో ఘోరంగా విఫలం చెందాయని, పంటలకు తాగునీరు సక్రమంగా అందక ఎంతో మంది రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు సైతం చేసుకున్నారన్నారు. ఒకవైపు ఉచిత విద్యుత్‌ను ఇస్తున్న కేసీఆర్ మరో వైపు 24గంటల పాటు సరఫరాను ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రతీ రైతు వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. తెలంగాణ విశ్వ విద్యాలయంలో టీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు ఒడ్డెం నర్సయ్య, ముల్లంగి అంజయ్య, గొల్లపల్లి లింగం, నల్లవెల్లి సాయిలు, సత్యనారాయణగుప్త, నడిపన్న, శ్రీనివాసరావు, లాయక్‌అలీ, అంకం రత్నం, మోహన్‌రెడ్డి, విశ్వ విద్యాలయంలో టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షులు సంపత్, ఉపా ధ్యక్షుడు రాందాస్, టీఆర్‌ఎస్‌వీ నాయకులు రమేష్, రాంబాబు, గోవర్ధన్, అజయ్, అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు


యూనివర్సిటీలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్‌వీ నాయకులు

విశ్వవిద్యాలయంలో శౌర్య దివస్ వేడుకలు

డిచ్‌పల్లి, జనవరి 01: తెలంగాణ విశ్వవిద్యాలయంలో సోమవారం అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శౌర్య దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ నేటికి శౌర్య దివస్ ఏర్పడి 200 సంవత్సరాలు గడుస్తున్న కారణంగా ఈ వేడుకలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో ప్రవీణ్, నీరజ్, ఉదయ్, జగన్, అశోక్, భాస్కర్, ఆనంద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వవిద్యాలయంలో శౌర్య దివస్ నిర్వహిస్తున్న విద్యార్థులు

'పంచాయతీలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలి'

ఆర్మూర్ , జనవరి 01: గ్రామ పంచాయతీలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్మూర్‌లో రాష్ట్ర కార్యదర్శి పోలసుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేగాం యాదాగౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటమి భయంతో పరోక్ష ఎన్నికలు జరిపించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. భయభ్రాంతులకు గురిచేసి, డబ్బులు వెదజల్లి సర్పంచ్ పదవులను పొందాలని చూస్తున్నారన్నారు. ఈ కుట్రను తెలంగాణ వాదులందరూ అడ్డుకోవలసిన అవసర ముందని వారు పేర్కొన్నారు. పరోక్ష ఎన్నికలకు ని ర సనగా, ప్రతక్ష ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆర్మూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష చేస్తామన్నారు. ప్రజాస్వామ్యవాదులు, తెలంగాణ వాదులు అదిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు జక్కలింగారెడ్డి, గుండు జీవన్ పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై
పర్యాటకుల సందడి


ప్రాజెక్టులో బోటు షికారు చేస్తున్న పర్యాటకులు

మెండోర, జనవరి 01: ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై సోమవారం పర్యాటకులు సందడి చేశారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరం పర్వదినాన ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, కరీంనగర్, జగిత్యాల్ జిల్లాల పర్యాటకులు ప్రాజెక్టు అందాలను తిలకించారు. నెహ్రూ పార్కులో తమ పిల్లపాపలతో ఆడుతూ పాడుతూ సందడి చేశారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ, ప్రాజెక్టులో బోటు షికారు చేస్తూ పర్యాటకులు ఆనందంగా గడిపారు.

నేడు ఐఎంఏ ఆధ్వర్యంలో నిరసన

ఖిల్లా, జనవరి 01: లోక్‌సభలో మెడికల్ కౌన్సిల్ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం ప్రయివేటు ఆసుపత్రుల బంద్ పాటించనున్నట్లు అధ్యక్ష్య, కార్యదర్శులు కౌలయ్య, భూమ్‌రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఆసుపత్రులు బంద్ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,650
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,150
వెండి	10 గ్రాములకు	రూ. 420



సినిమా గైడ్ నిజామాబాద్

లలితమహల్: జవాన్ - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : టూ కంట్రీస్ - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : హలో - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఎంసీఏ - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : టైగర్ జిందా హై (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : ఒక్కక్షణం - 11.15, 2.15, 6.15, 9.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఒక్కక్షణం - 10.40
ఎంసీఏ - 1.30, 4.20, 7.15, 10.10
స్క్రీన్ 2 - టైగర్ జిందా హై (హిందీ) - 10.30, 1.30, 7.30
ఒక్కక్షణం - 4.30, 10.30
స్క్రీన్ 3 - టూ కంట్రీస్ - 10.45, 4.30
హలో - 1.50, 7.40, 10.20

- నిజామాబాద్ అర్బన్

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్, జనవరి 1: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతి భవన్‌లో సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఎంపీ కవితకు కూడా పుష్పగుచ్ఛం అంద జేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఇరుకుగదిలో మాక్లూర్ గ్రంథాలయం

● ఇబ్బందులకు గురవుతున్న పాఠకులు ● అర్ధాంతరంగా భవన నిర్మాణ పనులు ● పట్టించుకోని అధికారులు



ఇరుకు గదిలో గ్రంథాలయం



అర్ధాంతరంగా నిలిచిపోయిన గ్రంథాలయ పనులు

మాక్లూర్, జనవరి 1 : ప్రజలకు అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం 1976 సంవత్సరంలో మండలానికి ఒక శాఖ గ్రంథాయాన్ని ఏర్పాటు చేసింది. దాంట్లో భాగంగానే మాక్లూర్ మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం ఏర్పాటు కాగా నాటినుంచి నేటి వరకు అద్దె భవనం లోనే కొనసాగుతుంది. భవనం ఇరుకుగా ఉండడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రంథాలయంలో నిత్యం 6930 పుస్తకాలు ఉండగా రోజుకు కనీసం 120 నుంచి 130 మంది పాఠకులు వస్తుంటారు. గ్రంథాలయంలో చిన్నపాటి రెండు గదులు ఉండగా ఒక గదిలో గ్రంథపాలకుడితో పాటు పుస్తకాలు, మరో గదిలో పాఠకులు చదువుకు నేందుకు టేబుల్లు వేశారు. 10 మంది మాత్రమే చదువుకునే పరిస్థితి ఉండడంతో కొంతమంది పాఠకులు చెట్లకిందకు వెళ్లి చదువుకునే పరిస్థితి ఏర్పడింది. నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా స్లాబ్ వరకే పనులు చేసి కాంట్రాక్టర్ మధ్యలోనే ఆపివెళ్లిపోయారు. ఇట్టి విషయాన్ని అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారుల స్పందించి భవన నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరుతున్నారు.

అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి..



గ్రంథాలయంలో ప్రస్తుతం ఉన్న పుస్తకాలతో పాటు విద్యార్థుల చదువులకు సంబంధించినా పుస్తకాలు మాత్రం లేవు. అలాగే దిన పత్రికలతో పాటు, మాస వారపత్రికలతో పాటు కంపీటీషన్ బుక్స్ సౌకర్యాల కల్పించాలి. దీనితో పాఠకులకు సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు. అన్ని రకాల పుస్తకాలు అందు బాటు లో ఉంచాలి.

- వెంకటేశ్వర్ రావు, గ్రామస్థుడు, మాక్లూర్

నూతన భవనం పూర్తి అయితే సౌకర్యవంతంగా ఉంటుంది



ఇరుకు గదిలో గ్రంథాలయం కొనసాగడంతో పాఠకులు ఇబ్బందులకు గురవుతున్నారు. నూతన భవన నిర్మాణం పనులు పూర్తి అయితే పాఠకులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఉన్నతాధికారులు కూడా మరిన్ని పుస్తకాలు పంపించే అవకాశం ఉంటుంది.

- నరేష్‌రెడ్డి, గ్రామస్థుడు, మాక్లూర్

ఇంటర్వ్యూ

గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు


డాక్టర్ హన్మంత్‌రెడ్డి, పశువైద్యాధికారి, మాక్లూర్

ఆంధ్రజ్యోతి: గాలి కుంటు వ్యాధి టీకాలు ఎప్పటి నుంచి ఎప్పటి వరకు వేస్తారు ?

పశువైద్యాధికారి: నేటి నుంచి వచ్చే నెలా 13వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారు.

ఆంధ్రజ్యోతి: మండలంలో మొత్తం ఎన్ని పశువులకు టీకాలు వేస్తారు ?

పశువైద్యాధికారి: మండలంలో మొత్తం 13357 పశువులు ఉండగా అన్ని పశువులకు టీకాలు వేస్తాం.

ఆంధ్రజ్యోతి: గాలికుంటువ్యాధి టీకాలు ఎలాంటి పశువులకు వేస్తారు ?

పశువైద్యాధికారి: 3నెలలుపై బడిన పశువులతో పాటు, శుడి పాలిచ్చే పశువులకు వేస్తాము.

ఆంధ్రజ్యోతి: ఎన్ని రోజుల నుంచి వేస్తున్నారు. ?

పశువైద్యాధికారి: 12 రోజులు పూర్తయి 13వ రోజు కొనసాగుతుంది.

ఆంధ్రజ్యోతి : ఎన్ని రోజులకు ఓ సారి టీకాలు వేస్తారు. ?

పశువైద్యాధికారి: ప్రతీ 6 నెలల కోసారి టీకాలు వేస్తాం.

- మాక్లూర్

లెన్స్ స్టోరీ

నిరుపయోగంగా నీటి తొట్టి..



మండలంలోని రాంచంద్రపల్లి గ్రామ శివారులో గల ఒడ్డెర కాలనీలో నీటి తొట్టి నిరుపయోగంగా మారింది. దీంతో పశువులు ప్రజల అవసరాలకు ఇబ్బంది నెలకొంది. ఇకనైనా అధికారులు స్పందించి నీటి తొట్టికి మరమ్మతులు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

- మాక్లూర్

ఆర్మూర్‌లో ఘనంగా శౌర్య దివాస్

ఆర్మూర్ అర్బన్, జనవరి 01: ఆర్మూర్ పట్టణంలో సోమవారం ఆర్మూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శౌర్య దివాస్ నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఉద్యమ వందనాలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత బహుజన అధ్యక్షుడు గుమ్మడి చంద్రయ్య మాట్లాడుతూ బీంకోరేగావ్ యుద్ధం జరిగి నేటికి 200 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శౌర్య దివాస్ నిర్వహించామన్నారు. 500 మహార్ సైనికులు, 25 వెయ్యిల మంది మరాఠి సైనికులను 12 గంటలు విరోచితంగా పోరాడి మట్టు బెట్టారన్నారు. మహార్‌ల పోరాట స్మృతి ప్రతి ఏడాది 10 తేదీన శౌర్యదివాస్ జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పింజ భూమేశ్వర్, కోల వెంకటేశ్, కొక్కెర భూమన్న, సాయిబాబ, సునీల్ పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత నాయకులు

నూతన సంవత్సర క్యాలెండర్ విష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ శివకుమార్

ఆర్మూర్‌అర్బన్, జనవరి 1: ఆర్మూర్ పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో ఈశ్వరీ బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ముద్రించిన నూతనసంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఏసీపీ శివకుమార్ ఆవిష్కరించారు. ఈ విశ్వవిద్యాలయం మానసిక రుగ్మతలను , మానసిక బాధలను తొలగించేందుకు మెడిటేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆర్మూర్ చైర్మన్ సుంకె శ్రీనివాస్, ఈశ్వరీయ ప్రజాపిత బ్రహ్మకుమారి దీప, కుంట గంగామోహన్ పాల్గొన్నారు.

'సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి'

మాక్లూర్, జనవరి 1: సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26వ తేదీన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మిస్తానని చెబుతున్న కేసీఆర్ రాష్ట్రంలోని కార్మికులందిరికి టీఎస్ ఈసీఐ అమలు చేయాలన్నారు. అంతే కాకుండా కాంట్రాక్టు హౌస్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇంటింటికి ఉద్యోగం ఇస్తానని కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఏమయిందని ప్రశ్నించారు. దేశంలో 44 కోట్ల కార్మికుల్లో 5 కోట్ల మంది కార్మికులకే చట్టాలు అమలవుతున్నాయని 39 కోట్ల కార్మికులకు ఎలాంటి సమాజిక భద్రత లేక జీతభత్యాలు కూడా రాక, నిలువ నీడ లేక అవస్థలు పడుతున్నారని ఇలాంటి సంఘటనలు ప్రధాని మోదీకి కల్పించకపోవడం విచారకరమన్నారు. సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలని 2018 జనవరిన 18 ఆల్‌ఇండియా సదస్సు చెన్నైలో జరుగబోతుందన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా నాయకుడు సూర్య శివాజీ, తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు కే. గంగారాం, పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



మాక్లూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దాసు

బీటీ రోడ్డు మంజూరుకు నిధుల విడుదల

భీమ్‌గల్ రూరల్, జనవరి1: మండలంలోని బెజ్జోరా గ్రామ సర్పంచ్ కళావతి ప్రకాశ్,వీడీసీ సభ్యులు సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి హైదరాబాద్‌లోని తన నివాసంలో కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బెజ్జోరా జీపీ పరిధిలోనిఆమ్లెట్ గ్రామం సిద్దపల్లి, లింగాపూర్ గ్రామాలకు మధ్య తారు రోడ్డు పూర్తిగా చెడిపోయింది. మరమ్మతుల కోసం రూ.70 లక్షల నిధులను మంజూరు చేశారని తెలిపారు.



ఎమ్మెల్యేను కలిసిన బెజ్జోర సర్పంచ్, వీడీసీ సభ్యులు

సంక్షిప్తం

శివాలయంలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

భీమ్‌గల్, జనవరి 1: భీమ్‌గల్ మండల కేంద్రంలోని నందిగల్లీలో ఉన్న నందీశ్వర ఆలయంలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన సత్రంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నందీశ్వర ఆలయంలో సోమవారం భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ వారం ఆలయ కమిటీ, అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఆలయంలో ఉచిత అన్నదాన సత్రాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులందరు అన్నదాన సత్రంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు ఎమ్మెల్సీ ఆకుల లలిత రాక

ఆర్మూర్ అర్బన్, జనవరి 1: ఆర్మూర్ మండలం ఆలూర్ గ్రామానికి మంగళవారం ఎమ్మెల్సీ ఆకుల లలిత రానున్నట్లు కాంగ్రెస్ నాయకుడు కల్లెం భోజారెడ్డి తెలిపారు. దేవా ంగ సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు.

రెండు ఫీడర్‌లలో సరఫరా కాని నిరంతర విద్యుత్

ఆర్మూర్, జనవరి 1: కొత్త సంవత్సరం నుంచి రాష్ట్రమంతట 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండగా, ఆర్మూర్‌లోని మాత్రం అంతరాయం ఏర్పడింది. రెండు ఫీడర్‌లలో నిరంతర విద్యుత్ సరఫరా కాలేదు. పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటులో జాప్యం జరగడంతో నిరంతర విద్యుత్ సరఫరా చేయడం సాధ్యం కాలేదు.

వృద్ధుడి అదృశ్యం

నందిపేట, జనవరి 1: మండలంలోని బజార్ కొత్తూర్ గ్రామానికి చెందిన కుంటాల గోపి(46) అనే వ్యక్తి సోమవారం గ్రామ శివారులో ఉన్న నిజాంసాగర్ కెనాల్‌లో నీట మునిగి మృతి చెందినట్లు ఏఎస్ఐ బి నరేందర్ తెలిపారు. ఉదయం 10:30 గంటలకు బట్టలు ఉతకడానికని గోపి కెనాల్‌కు వెళ్లాడని, అదే సమయంలో మూర్ఛరోగంతో నీటిలో మునిగి మృతి చెందాడని పోలీసులు చెప్పారు. మృతుడు బోర్లపడి ఉండడంతో పోతురాజు గోపి భార్య కుంటాల గంగామణికి సమాచారం అందించాడని, ఆమె వెళ్లి చూసే సరికి నీటిలో మునిగి మృతి చెందాడని పోలీసులు వివరించారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారని, మృతుని భార్య గంగామణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బి నరేందర్ తెలిపారు.

వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు



మెండోర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



2018 ఆకారంలో కూర్చున్న కేజీబీవీ విద్యార్థులు

ఆర్మూర్ అర్బన్, జనవరి 1: కొత్త సంవత్సరాన్ని పురస్కరించు కుని ఆర్మూర్ పట్టణంలో సోమవారం వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక జంబిహనుమాన్, సాయిబాబా, రామాలయం, శ్రీలక్ష్మీ నర్సింహస్వామి, సిద్దుల గుట్టపైగల రామాయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దుల గుట్టపై గల రామాలయం శివాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగిరాములు మహారాజ్, నందీశ్వర మహారాజ్‌కు భారత్ గ్యాస్ మేనేజర్ సు మన్ తిరుమల దంపతులు పాదపూజ నిర్వహించారు. అనంతర మహారాజ్‌ను పూలమాల , శాలువతో సత్కరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏనుగు శేఖర్ రెడ్డి, కిషన్, బొండ్ల ఆనంద్, నర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మాక్లూర్, జనవరి 1: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు నూతన వస్త్రాలు ధరించి ఉదయం నుంచి ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుపు కున్నారు. రైతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం తెలుప ుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు కేక్‌కట్ చేసి పంచి పెట్టారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు..

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మామిడిపల్లి గ్రామ శివారులోని శ్రీఅపురూప వెంకటేశ్వర ఆలయంలో భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నూతన సంవత్సరంలో అందరు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని భగవంతున్ని కోరుకున్నారు.

కిటకిటలాడిన ఆలయాలు

మెండోర, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మండలంలోని మెండోర, పోచంపాడ్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మెండోర కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండి భక్తులు పెద్దసంఖ్యలో దర్శనానికి బారులు తీరారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పోచంపాడ్‌లో శివాలయం, రామాలయంలో వేకువ జామున నుంచి దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఈ కార్యక్రమంలో వీడీసీ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో..

బాల్కొండ, జనవరి 1: 2018 నూతన సంవత్సరం పురస్కరించుకుని బాల్కొండ, ముప్కాల్ మండల కేంద్రాల్లోని కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థులు వేడుకలు సోమవారం నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో రంగు రంగుల ముగ్గులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకున్నారు. బాల్కొండ కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు 2018 అనే ఆకారంలో కూర్చొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వన్నెల్(బి) మన్నా చర్చిలో...

నూతన సంవత్సర వేడుకలు బాల్కొండ మండలం వన్నెల్ (బి) గ్రామంలోని మన్నా చర్చిలో క్రైస్తవులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పాస్టర్ సాల్మన్ రాజ్ యేసు గొప్ప తనాన్ని వివరించారు.

పోలీస్ స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు

ఆర్మూర్ అర్బన్, జనవరి 1: ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎస్‌హెచ్‌వో సీతారాం , ఎస్సైలు యాకూబ్, గోపి, పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేశారు.అనంతరం పోలీస్ సిబ్బందికి, ఆర్మూర్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీజీపీ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్‌గా ఉండాలని, శాంతిభద్రతలను కాపాడాలని సూచించారు.

వేల్పూర్ గ్రామంలో ..

వేల్పూర్, జనవరి 1: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు నూతన వస్త్రాలు ధరించి ఉదయం నుంచి ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. వేల్పూర్ చర్చిలో ఏర్పాటు చేసిన కేక్‌ను వైస్ ఎంపిపి రేగుల్ల రాములు , పచ్చల నడ్కుడలో పిల్లల మధ్య కేక్‌ను సర్పంచ్ వేముల పద్మ, సంతోష్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.



కేక్‌కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు

'గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం'



పోచంపాడ్ సీఎస్ఐ చర్చిలో నూతన బోరు మోటారు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

మెండోర, జనవరి 1: గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సర్పంచ్‌లు అరుణ నవీన్ గౌడ్, వాణి, రమేష్‌లు అన్నారు. మెండోరలో పెద్దమ్మ ఆలయం వద్ద, పోచంపాడ్ సీఎస్ఐ చర్చి వద్ద గ్రామ పంచాయితీ 14వ ఆర్థిక సంఘము నిధులతో నూతన బోరు మోటర్లకు పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు అరుణ, వాణి మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్, వార్డు సభ్యులు సురేందర్ , మహేష్, ఎర్రన్న, పెద్దమ ఆలయ కమిటీ సభ్యులు సాయిరాం, గంగాధర్, నర్సయ్య, గంగాధర్, పోచంపాడ్ రాజు,సంగీత్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం

నందిపేట, జనవరి 1: మండలంలోని బాద్గుణ గ్రామంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఎంపీ కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిల చిత్ర పటానికి సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డికి ఇచ్చిన వినతి మేరకు 25 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారని, అంతే కాకుండా సర్వసమాజ్ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ముఖ్యంగా నందిపేట మండలంలోని బాద్గుణకు నిధులు ఇవ్వడంతో క్షీరాభిషేకం చేసినట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు తారు బోజన్న, ఉపాధ్యక్షులు నీరడి రవీందర్, ప్రధాన కార్యదర్శి సంబారు ప్రద్యాకర్, కోశాధికారి కమ్మరి గంగాసాగర్, సభ్యులు గోసంగి సాయన్న, అవుసలి నారాయణ, బ్యాగరి పోశెట్టి, చిన్నబాబన్న, శేఖ్ బాబు, చిన్నరావు, బర్కుంట సంజీవ్, గొల్ల లింగన్న, ఆరె సుదాకర్, చాకలి ముత్తెన్న, వడ్ల శివకుమార్, కమ్మరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



బాద్గుణలో సీఎం, ఎంపీ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేస్తున్న సర్వసమాజ్ కమిటీ సభ్యులు

తేట తెలుగు

కనికరం = దయ
జిత్తు = మాయ
అర్కుడు = సూర్యుడు
మదం = గర్వం

పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి


1.మురళి
2. నివాసం
3. అప్పు
4. క్షామం
5. తటాకం
6. భారం

పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
ఉర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్థమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను ఛేధించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం ఛేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్ల రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!

దారి కనుక్కోండి



చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

\- స్వామి వివేకానంద



పొడుపు కథలు


తోకలేని పిట్ట తొంభై ఆమడలు తిరిగింది.

ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.

కింది బొమ్మల్లోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest
పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు
చెప్పగలరా? : ARTIST
పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 4, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.



మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

24 గంటల విద్యుత్‌పై భిన్నాభిప్రాయాలు

» కోతలు లేకుండా చూడాలని రైతుల విజ్ఞప్తి » 12 గంటలు ఇస్తే చాలంటున్న అన్నదాతలు

నిజామాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వ్యవసాయానికి సరఫరా చేస్తున్న నిరంతర కరెంటుపై రైతులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో గత మూడు రోజులుగా 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతుంది. ప్రభుత్వ ఆదేశాలకు ముందే జిల్లాలో సరఫరాను మొదలు పెట్టారు. నిరంతర కరెంటు సరఫరా కారణంగా బోర్లు కూడా పోయని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భూగర్భ జలాలు తక్కువగా ఉండటంతో ఎక్కువగా బోర్లు పోయడం లేదు. జిల్లాలో ఏ బోరునుంచి అయినా ఐదు గంటలకు మించి నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. నిరంతర విద్యుత్ సరఫరా కారణంగా ఉపయోగమేనని కొంతమంది రైతులు తెలుపగా, మరికొంత మంది మాత్రం పగటిపూటనే 12 గంటల పాటు ఇస్తే సరిపోతుందంటున్నారు. జిల్లాలో మొత్తం బోరు బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేయడంతో నీళ్లు సరిపడా లేవు. ఎస్సారెస్పీ, నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో నీళ్లు వస్తున్నా, మిగిలిన ప్రాంతాల్లో బోర్ల మీదనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలో మొత్తం 2.46 లక్షల పంప్‌సెట్లు ఉన్నాయి. ఈ రెండు జిల్లాల పరిధిలో డిసెంబరు 30వ తేదీ నుంచి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారు. మొదటి రెండు రోజులు ఇబ్బందులు లేకున్నా, సోమవారం మాత్రం పలుచోట్ల కొన్నిసార్లు కరెంటు ట్రిప్ అయి, మళ్లీ రావడంతో రైతులు కొంతమేర ఇబ్బందులు పడ్డారు. రెంజల్, ఎడపల్లి, కోటగిరి, కమ్మర్‌పల్లి, సిరికొండ మండలాల పరిధిలో పగటిపూట మూడు నుంచి ఆరుసార్లు కరెంటు పోయి వచ్చింది. ఆటోస్టార్టర్లను తొలగించాలని ట్రాన్స్‌కో అధికారు లు గ్రామ గ్రామాన రైతులను కోరారు. కరెంటు ఈ విధంగా కోతలతో సరఫరా అయితే ఆటోస్టార్టర్లను తొలగించలేమని ఆయా మండలాల పరిధిలోని రైతులు తెలిపారు. ఇరవై నాలుగు గంటల సరఫరా కారణంగా మేలు జరుగుతుందని చాలామంది రైతులు అభిప్రాయపడ్డారు. జిల్లాలో గత మూడు రోజులుగా ప్రతీ రోజు 13 మిలియన్ల యూనిట్ల కరెంటు వినియోగం అవుతోంది. ఈ నిరంతర కరెంటు సరఫరా కోసం 33/11 కేవీ లైన్లు 30 కొత్తగా జిల్లాలో వేశారు. వీటితోపాటు 3.5 ట్రాన్స్‌ఫార్మర్లు 75, 5 ఏఎం కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్లు 60 కొత్తగా ఏర్పాటుచేశారు. లూజ్ లైన్లను సరిచేశారు. జిల్లాలో ఎక్కువ మంది వరి నాట్లలో నిమగ్నం కావడంతో మోటార్లన్నీ ఒకేసారి స్టార్ట్ చేయడం కారణంగా కూడా కొన్నిచోట్ల కరెంటు పోయిందని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని ట్రాన్స్‌కో ఎస్‌ఈ ప్రభాకర్ తెలిపారు. రైతులు మాత్రం పగటిపూట ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరంతర విద్యుత్ ఇవ్వడంతోపాటు కోతలు లేకుండా చూస్తే పదేపదే మోటార్ల వద్దకు వెళ్లే పరిస్థితి తప్పుతుందని వారు తెలిపారు. పగటిపూట ఎక్కువ లోవోల్టేజీ లేకుండా చూడాలని వారు కోరారు. జిల్లాలో రబీ పంటలు పూర్తిస్థాయిలో మొదలు కావడంతో విద్యుత్ వినియోగం కూడా బాగా పెరిగిందని అధికారులు తెలిపారు.

నిరంతరం మంచిదే..కోతలు లేకుండా చూడాలి..



వ్యవసాయానికి 24గంటల సరఫరా మంచిదే. మూడు రోజుల నుంచి సరఫరా చేస్తున్నారు. పగటిపూట కోతలు లేకుండా చూడాలి. సోమవారం రోజు నాలుగుసార్లు కరెంటు పోయింది. బోర్లు కావడంతో ఒకసారి కరెంటు పోతే మళ్లీ నీళ్లు రావు. నిరంతరం కోతలు లేకుండా సరఫరా అయితే ఇబ్బందులుండవు. పగటిపూట నిరంతర విద్యుత్ సరఫరా చేసినా ప్రస్తుతం ఉన్న నీళ్లకు సరిపోతుంది.

- లింగన్న, దూపల్లి గ్రామం, రెంజల్ మండలం

బోర్లలో నీళ్లు లేవు..



నాకు మూడెకరాల భూమి ఉంది. బోర్లలో పూర్తిస్థాయిలో నీళ్లలేవు. రెండుగంటలకు మించి పోయడం లేదు. 24గంటల కరెంటు ఇచ్చినా లాభం లేదు. నీళ్లున్న వారికి ఉపయోగపడుతుంది. యాసంగిలో ఎక్కువగా నీళ్ల సమస్య ఉంటుంది. అందరూ పొలాల్లో నాట్లు వేస్తున్నారు. 24గంటలు ఇవ్వడమేకాకుండా, కోతలు లేకుండా చూడాలి. మూడు రోజులుగా ప్రస్తుతం బాగానే సరఫరా అవుతోంది. ఇదే రీతిలో కొనసాగించాలి.

- కొండ సాయిలు, కుర్నాపల్లి

నిరంతర విద్యుత్‌తో పంటలకు ఢోకా లేదు..



నిరంతర విద్యుత్‌తో పంటలకు ఢోకా లేదు. రైతులు రాత్రిపూట బావుల వద్దకు వెళ్లే పరిస్థితి తప్పుతుంది. బోర్లపై ఆధారపడి పంటలు వేసే రైతులకు విద్యుత్ కోతలు లేకుంటే సకాలంలోనే పంటలు వేస్తారు. నిజాంసాగర్ నీటి విడుదలలో జాప్యం జరిగినా బోర్ల ద్వారా పొలాలకు నీరందే విధంగా చూడొచ్చు. 24గంటల సరఫరాను మొదలుపెట్టడమే కాకుండా పంటలు పూర్తయ్యేవరకు ఇదే రీతిలో సరఫరా చేయాలి.

- పాకల సాయిలు, కోటగిరి

నూతన మెనూ షురూ..

» కేజీబీవీ విద్యార్థినులకు నూతన సంవత్సరం కానుక

» నెలలో మూడుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ » 15 వస్తువులతో నిత్యావసరాల కిట్



కేజీబీవీలోని విద్యార్థినులు

ఎల్లారెడ్డి టౌన్, జనవరి 1: ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చదువులో బాలికలు ముందుండాలని కేజీబీవీ పాఠశాలలను ఏర్పాటుచేసి, వారికి నాణ్యమైన విద్యనందించడంతోపాటు వసతిని కల్పిస్తోంది. ఇదివరకు ఈ పాఠశాలల్లోని విద్యార్థినులకు వారానికోసారి చికెన్ పెట్టేవారు. వారంలో ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పెరుగు, పండ్లు, కోడిగుడ్లు తదితర స్నాక్స్ అందించేవారు. అయితే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు ఇకపై మరింత మెరుగైన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే 2018 కొత్త సంవత్సరం సందర్భంగా మెనూలో మార్పులు చేసింది. ఇకపై విద్యార్థినులకు మటన్, చికెన్, గుడ్లతోపాటు మరింతగా పౌష్టికాహారం అందనుంది. భోజనంతోపాటు విద్యార్థినులకు ప్రతీ నెల అందజేసే కాస్మొటిక్ చార్జీలకు చెక్‌పెట్టి, ఇకపై మూడు నెలలకు అవసరమయ్యే నిత్యావసర కిట్లను అందించేందుకు చర్యలు ప్రారంభించింది.

ఇకపై మటన్, నెయ్యితో భోజనం

ఇదివరకు కేజీబీవీ విద్యార్థినులకు నెలలో చికెన్‌తో భోజనం నాలుగుసార్లు, ఐదుసార్లు కోడిగుడ్లు అందించేవారు. ప్రస్తుత నూతన మెనూ ప్రకారం 1, 2, 5 ఆదివారాలు, నెలలో రెండు బుధవారాల్లో చికెన్‌తో భోజనం వడ్డించనున్నారు. 2, 4 ఆదివారాల్లో మటన్‌తో భోజనం పెట్టనున్నారు. ఒక్కో విద్యార్థినికి నలభై గ్రాముల మటన్, వంద గ్రాముల చికెన్‌ను అందించనున్నారు. ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో నెయ్యితో భోజనం పెట్టనున్నారు. శనివారం స్వీట్లు అందిస్తారు. ఇవేకాకుండా నెలలో ఎనిమిది రోజులు బూస్ట్‌తో కూడిన పాలు, బోర్న్‌విటా, హార్లిక్స్, అదే విధంగా 22 రోజులపాటు రాగిమాల్ట్ అందజేయనున్నారు. వీటితోపాటు నిర్ణీత మెనూ ప్రకారం బ్రేక్‌ఫాస్ట్, లంచ్, సాయంత్రం స్నాక్స్, టీ, రాత్రి డిన్నర్ అందించాలని విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఇవేకాకుండా పండ్లు, మజ్జిగ, పెరుగు, సాంబారు, ఆకుకూరలు, కూరగాయలు తదితరాలు నిర్ణీత మెనూలో అమలుచేయనున్నారు.

విద్యార్థినులకు ఇకనుంచి నిత్యావసర కిట్లు

కేజీబీవీ విద్యాలయాల్లోని విద్యార్థినులకు నిత్యావసర కిట్లను కూడా అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వారికి నిత్యం అవసరమయ్యే సబ్బులు, ఆయిల్, బొట్టు, దువ్వెన, పౌడర్ తదితర కాస్మొటిక్ వస్తువులను అందించనున్నారు. వీటితోపాటు సానిటరీ న్యాప్కిన్ల కిట్లను కూడా అందించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. మొత్తం 15 రకాల వస్తువులు కలిగిన ఈ కిట్లను ఆయా స్కూళ్లలో చదువుతున్న విద్యార్థినులకు అందజేయనున్నారు. మూడు నెలలకు సరిపడే ఈ కిట్లను 299 రూపాయల వంతున కొనుగోలు చేసినట్లు సమాచారం. ఇప్పటివరకు విద్యార్థినులకు నిత్యావసర వస్తువుల కోసం నెలకు వంద రూపాయల వంతున చెల్లించేవారు. కొన్నిచోట్ల ఆ డబ్బులను వారికి అందించకుండా ప్రిన్సిపాళ్లు, స్పెషల్ ఆఫీసర్లు కాజేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థినులకు మేలు జరుగనుంది.

ఇదివరకు గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో వేర్వేరుగా మెనూ పాటించేవారు. నూతన సంవత్సరంలో జనవరి ఒకటో తేదీ నుంచి అన్నింటిలో కొత్త మెనూ అమల్లోకి వచ్చింది. గత రెండేళ్ల నుంచి వసతిగృహాల్లో సన్నబియ్యం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో విద్యార్థులు దొడ్డు బియ్యం అన్నం, నీళ్ల చారుతో తీవ్ర ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారం అందించేలా ప్రత్యేక చర్యలు చేపడుతోంది.

మరింత మెరుగైన పౌష్టికాహారం



ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో మరింత మెరుగైన పౌష్టికాహారాన్ని విద్యార్థినులకు అందించేందుకు చర్యలు చేపట్టాం. జనవరి ఒకటో తేదీ నుంచి కొత్త మెనూ అమలులోకి వచ్చింది. ఇకపై నూతన మెనూ ప్రకారం కేజీబీవీల్లో విద్యార్థినులకు భోజనం అందించనున్నాం. కొత్తగా నెయ్యి, మటన్, పండ్లు అందిస్తాం. మెనూతోపాటు విద్యార్థినులకు పదిహేను రకాల వస్తువులతో కూడిన నిత్యావసర కిట్లను కూడా రాగానే అందజేయనున్నాం.

- గంగాకిషన్, సెక్టోరియల్ అధికారి, కామారెడ్డి

గల్ఫ్ కార్మికులకు పన్నుపోటు

తొలుత సౌదీ, యూఏఈలో వ్యాట్ ▸ కొత్త సంవత్సరం రోజున అమలులోకి..

ఆర్మూర్, జనవరి 1: చాలీ చాలని వేతనాలతో నానా తంటాలు పడుతున్న గల్ఫ్ కార్మికులపై వ్యాట్ పిడుగు పడింది. గల్ఫ్‌లో మొదటిసారి విలువ ఆధారిత పన్ను అమల్లోకి రావడంతో కార్మికులపై ఆర్థిక భారం పడుతుంది. గల్ఫ్‌లోని పెద్ద దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ) మొదటిసారి ఐదు శాతం వ్యాట్ విధించాలని నిర్ణయించాయి. నూతన సంవత్సరం రోజు నుంచి పన్ను విధించాలని నిరయం తీసుకున్నాయి. మస్కట్‌లో 2019 నుంచి వ్యాట్ విధిస్తామని అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. అంటే ఏడాది తర్వాత మస్కట్ ప్రభుత్వం కూడా వ్యాట్ విధించనుంది. ఈ వ్యాట్ వలస కార్మికులకు శరాఘాతం కానుంది. ఇప్పటికే గల్ఫ్‌లో ప్రవాస కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్వదేశంలో పెద్ద మొత్తంలో అప్పుచేసి వెళ్లిన కార్మికులకు అక్కడ సరైన పని దొరకడం లేదు. గతంలో ఉన్న పరిస్థితి ప్రస్తుతం లేదు. వేతనాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. చేసిన అప్పులు తీర్చేందుకు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. ఎక్కువ వేతనం కోసం ఓటీ చేస్తున్నారు. చేసిన అప్పు తీర్చగలిగితే చాలనే ఉదేశంతో వీరున్నారు. తక్కువ వేతనంతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు వ్యాట్ అధిక భారమవుతుంది. వలస కార్మికులు తమ కుటుంబీకుల యోగక్షేమాలు తెలుసుకునేందుకు తరచూ ఫోన్ చేస్తుంటారు. మిత్రులకు ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులు తెలుసుకుంటారు. వీరికి మొబైల్ వినియోగం కూడా భారమైంది. రీచార్జ్, సిమ్‌కార్డులపై పన్నుభారం పడింది. ఎలక్ట్రానిక్ వస్తువులు, బట్టలు, బ్యాగులు, షూ, కాఫీ, ఆన్‌లైన్ షాపింగ్ తదితర వాటిపై వ్యాట్ విధిస్తున్నారు. కార్మికులకు ప్రతీ శుక్రవారం సెలవు కావడంతో సరదాగా తిరిగేందుకు సమయం కేటాయిస్తారు. కార్మికులు ఇక నుంచి సరదాలకు దూరంగా ఉండాల్సిందే. సినిమా, హోటళ్లు, పార్కులు, రిసార్ట్స్ పన్ను పరిధిలోకి వచ్చాయి. బంగారు నగలపై కూడా టాక్స్ పడుతుంది. ఆల్కహాల్, టొబాకో, ఎనర్జీ డ్రింక్స్‌పై పన్నులు చెల్లించడం తప్పనిసరి అయింది.

పెరుగుతున్న ధరలు

కార్మికులు స్వదేశం వచ్చేటప్పుడు వస్తువులు తీసుకుని వస్తుంటారు. బట్టలు, సెల్‌ఫోన్లు, వాచీలు, ఎల్ఈడీ టీవీలు, డీవీడీలు, ఇతర గృహోపకరణాలు తీసుకువస్తుంటారు. వీటిపై అక్కడ పన్ను లేదు. వచ్చేటప్పుడు మాత్రమే కస్టమ్స్ పన్ను పడుతుంది. ఇకనుంచి వీటిపై ఐదు శాతం వ్యాట్ చెల్లించాల్సి ఉంటుంది. వ్యాట్‌తో ధరలు పెరిగాయి.

ఎయిర్ టికెట్స్, పాస్‌పోర్టు, వీసాలకు మినహాయింపు

గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్న కార్మికులకు ఎయిర్ టికెట్స్, పాస్‌పోర్టు, వీసాలకు వ్యాట్ నుంచి మినహాయింపునిచ్చారు. ప్రధానంగా ప్రతీయేటా కార్మికులు కంపెనీ సెలవులపై స్వగ్రామాలకు వస్తుంటారు. గల్ఫ్‌కు వెళ్లడం, తిరిగి వచ్చేందుకు విమానయాన టికెట్లు, వీసా తీసుకోవాల్సివుంటుంది. వీటికి పన్ను మినహాయింపు ఉంది. కార్గోలో వస్తువులు పంపినా ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఏటీఎం వినియోగంపై పన్నులేదు. కానీ క్రెడిట్ కార్డులపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

గొర్రెల యూనిట్ల పంపిణీపై థర్డ్ పార్టీ తనిఖీలు

▸ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం ▸ జిల్లాలో అధ్యయనం చేయనున్న సెస్ సంస్థ

నిజామాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి)



గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. గొర్రెలు పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ పథకంపై థర్డ్‌పార్టీ తనిఖీలకు ఆదేశాలిచ్చింది. గ్రామాల్లో పరిస్థితి అంచనా వేయాలని అధ్యయనం కోసం సెస్ సంస్థను నియమించింది. ఈ పథకం అమలు ద్వారా గొల్ల కుర్మలలో వచ్చిన మార్పును అంచనా వేయాలని కోరింది. పశు సంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. గొర్రెల రీసైక్లింగ్, పంపిణీలో గోల్‌మాల్ వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆరోపణలు వచ్చాయి. కొనుగోలు నుంచి పంపిణీ వరకు వేల రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. గొర్రెలు తీసుకున్న లబ్ధిదారులు వాటిని కొన్ని రోజులే ఉంచుకుని, ఆ తర్వాత కొంతమంది అమ్ముకోవడంతో ఈ పథకం మరింత పకడ్బందీగా అమలుచేసేందుకు థర్డ్‌పార్టీ దర్యాప్తునకు ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక అధ్యయనాల సంస్థ (సెస్) ఇక అధ్యయనం మొదలుపెట్టనుంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో కూడా థర్డ్‌పార్టీ తనిఖీలు కొనసాగనున్నాయి. జిల్లాలో మొత్తం 19 వేల 625 మంది గొల్ల కుర్మ లబ్ధిదారులను అధికారులు గుర్తించారు. జిల్లాలో మొత్తం 18 సంవత్సరాలు నిండిన వారందరినీ లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. మొదటి విడతగా 9,635 మందికి గొర్రెల యూనిట్లను అందించాలని నిర్ణయించారు. ఇప్పటివరకు 7,635 మందికి గొర్రెలను పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్ కింద 20 గొర్రెలు, ఒక పొట్టేలును అందించారు. ప్రతి యూనిట్‌కు 1.25 లక్షల రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో 75శాతం సబ్సిడీ కాగా, 25 శాతం లబ్ధిదారుని కంట్రిబ్యూషన్ చెల్లించారు. అనంతపూర్ జిల్లా నుంచి ఈ గొర్రెలను కొనుగోలు చేసి వారికి అందించారు. ఈ కొనుగోళ్లలోనూ మొదట గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. తక్కువ వయస్సు, ముసలి గొర్రెలు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. కలెక్టర్ సమక్షంలో గొర్రెలు పంపిణీ జరిగేలా చూశారు. గొర్రెల పంపిణీ తర్వాత బాల్కొండ, కమ్మర్‌పల్లి, కోటగిరి మండలాల పరిధిలో కొంతమంది లబ్ధిదారులు అమ్ముకోవడం, బంధువులకు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. బాల్కొండ మండలం పరిధిలో లబ్ధిదారులు గొర్రెలను అమ్ముకుంటే కేసులు పెట్టారు. చివరికి ఆయా మండలాల పరిధిలోని తహసీల్దార్లు యూనిట్‌వారీగా తనిఖీలు జరిపి, కలెక్టర్‌కు నివేదికలు సమర్పించారు. అన్ని జిల్లాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీ పథకం మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు థర్డ్‌పార్టీ ఆధ్వర్యంలో తనిఖీలు చేయనున్నారు. వీరు జిల్లాలో ఇప్పటివరకు పంపిణీ చేసిన గొర్రెల యూనిట్ల ఆధారంగా తనిఖీలు నిర్వహించనున్నారు. గొర్రెలు తీసుకున్న లబ్ధిదారులు వాటిని ఎలా పెంచుతున్నారు? ఎన్ని పిల్లలు వేశాయి? అందజేసిన గొర్రెలు లబ్ధిదారులు పెంచుతున్నారా? విక్రయించారా? అనే విషయాలను పరిశీలిస్తారు. గొర్రెల యూనిట్స్ అందించిన లబ్ధిదారుల్లో వచ్చిన మార్పులను కూడా పరిశీలించనున్నారు. గొర్రెల కారణంగా వారి కుటుంబాలు ఆర్థిక బలోపేతమయ్యాయా? ఆ యూనిట్‌దారునికి ఎంత లాభం వచ్చిందనే విషయాలను పరిశీలించి, జిల్లాలవారీగా నివేదికలు ప్రభుత్వానికి అందిస్తారు. ప్రభుత్వం థర్డ్‌పార్టీని నియమించడంతో కొంత మంది లబ్ధిదారులు, అధికారుల్లో ఆందోళన మొదలైంది. సెస్ అధ్యయనం తర్వాత ఏ నివేదిక సమర్పిస్తుంది. ఆ తర్వాతనే అక్రమాలపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

కార్మికుడి మృతికి కారకులెవరు?

▸ కార్పొరేషన్‌లో పట్టింపులేని భద్రతా ప్రమాణాలు ▸ నిర్లక్ష్యంతో గాలిలో కలుస్తున్న ప్రాణాలు

▸ ఫిల్టర్ బెడ్ స్టోర్ రూంలో అక్రమంగా మిథాలిన్ కెమికల్ నిలువ

ఇందూరు, డిసెంబరు31: ఫిల్టర్‌బెడ్ వద్ద జరిగిన కెమికల్ డబ్బా పేలుడులో కార్మికుడి మృతి ఘటనకు కారకులెవరనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమంగా ఫిల్టర్‌బెడ్ వద్ద మిథాలియన్ పైప్‌లను అతికించే కెమికల్ డబ్బాలను అధికారులు నిల్వ ఉంచేందుకు అవకాశం ఇవ్వడంతోనే కార్మికుడు భూమేష్ ప్రాణాలు గాలిలో కలిసాయని పలువురు చర్చించుకుంటున్నారు. నగరంలోని అర్ధభాగం మేరకు తాగునీరందించే ప్రాంతంలో ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండానే ప్రమాదకర, కాలం చెల్లిన కెమికల్‌ను ఫిల్టర్‌బెడ్ పైప్‌లైన్ నిర్మాణ కాంట్రాక్టర్ నిల్వ ఉంచారు. ఫిల్టర్ బెడ్‌లో ఉండాల్సిన సిబ్బందితోపాటు నిర్మాణ కంపెనీ, కార్మికులు అక్రమంగానే ఉంటున్నారు. నిబంధనల ప్రకారం షిఫ్ట్‌ల వారీగా కార్పొరేషన్ సిబ్బంది ఫిల్టర్ బెడ్ వద్ద విధులు నిర్వహించాలి. దీనిని ఎంఈ, ఈఈ, ఏఈ స్థాయి అధికారులు ప్రతినిత్యం పర్యవేక్షిస్తుండాలి. అలాంటివేమీ లేకుండా గత కొన్నేళ్లుగా కాంట్రాక్టర్‌కు సంబంధించిన కార్మికులు అక్రమంగా నివాసం ఉండడం, స్థానిక కార్మికుల సహాయం తీసుకోవడంతోనే ప్రమాదకర కాలం చెల్లిన కెమికల్ డబ్బా పేలి, తనకు సంబంధం లేని కార్మికుడు భూమేష్ దుర్మరణం పాలయిన దుర్ఘటన చోటు చేసుకుంది. అధికారుల తప్పిదంతో కార్మికుడి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి దాపురించిందని కుటుంబీకులు రోదిస్తున్నారు. ఎల్ అండ్ టీ కంపెనీకి చెందిన గుత్తేదారు 2009లో ఫిల్టర్‌బెడ్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు సమాచారం. సదరు కాంట్రాక్టర్ 2015లోనే పంప్‌హౌజ్ నిర్మాణం చేపట్టి నగరపాలక సంస్థకు అప్పగించారని అధికారులు చెబుతున్నారు. అప్పటి నుంచి నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారుకు సంబంధించిన ఉద్యోగులు, కార్మికులు ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో అక్రమంగా నివాసం ఉంటున్నారు. బెడ్, పైప్‌లైన్ నిర్మాణ పనులు జరిగినప్పటినుంచి కార్మికులు సదరు స్టోర్ రూం పక్కనేవున్న రెండు గదుల్లో నివాసముంటూ, నగరంలో పనులు చేపడుతున్నారు. పనులు పూర్తయినప్పటికీ లీకేజీల మరమ్మతు చేపట్టాల్సిన అవసరం ఉందని రెండు గదులు తీసుకున్నారు. తమ సామాగ్రి, సిబ్బంది, కార్మికులు ఉంటూ వస్తున్నారు. అయితే దీనికి ఎటువంటి సంబంధంలేని కార్పొరేషన్ అవుట్ సోర్సింగ్ కార్మికుడు డిసెంబరు 30వ తేదీ శనివారం రోజున జరిగిన కెమికల్ డబ్బా పేలుడు ఘటనలో దుర్మరణం పాలయ్యాడు. అధికారుల ఉదాసీన వైఖరితో కాంట్రాక్టర్‌కు సంబంధించిన సామాగ్రి నగర పాలక సంస్థకు చెందిన ఫిల్టర్ బెడ్ ప్రదేశంలో ఉంచడంతోనే తమ పెద్ద దిక్కును కోల్పోయామని బంధువులు ఆరోపిస్తున్నారు. నగర పాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ కార్మికుడిగా పనిచేస్తున్న నాయక్‌వాడి భూమేష్ (40) దుర్మరణం పాలవడం పలువురిని కలచివేసింది. కార్మికుడి మరణానికి కారకులైనవారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

లీకేజీల మరమ్మతుల కోసం..

ఫిల్టర్ బెడ్ నిర్మాణం 2015లో పూర్తిచేసి నిర్మాణ కంపెనీ కార్పొరేషన్‌కు అప్పగించింది. లీకేజీల మరమ్మతుల కోసం గత రెండు సంవత్సరాలుగా ఫిల్టర్ బెడ్ ప్రాంతంలోని రెండు గదుల్లో కార్మికులు, సిబ్బంది ఉంటున్నారు. కార్మికులకు నివాసం కల్పించాల్సిన బాధ్యత గుత్తేదారులదే. అక్రమంగా నివాసం ఉంటున్న మాట వాస్తవమే. కాలం చెల్లిన కెమికల్ కారణంగానే ప్రమాదం చోటుచేసుకుంది. ఈ కెమికల్‌తో ప్రతినిత్యం కార్మికులు పైపులను అతికిస్తారు. ఇలా జరగడం విచారకరం.

- రషీద్, డిప్యూటీ ఈఈ,
నగర పాలక సంస్థ, నిజామాబాద్

ఘనంగా పోచారం ప్రాజెక్టు వందేళ్ల సంబురాలు



ప్రాజెక్టు నీటిలో పూలు వదులుతున్న నల్లమడుగు సురేందర్

నాగిరెడ్డిపేట, జనవరి 1: పోచారం ప్రాజెక్టు వందేళ్ల సంబురాలను జనవరి ఒకటో తేదీన ఆయకట్టు రైతులు ఘనంగా జరిపారు. పోచారం ప్రాజెక్టు 1918 సంవత్సరంలో నిర్మాణం ప్రారంభమై, 1922 సంవత్సరంలో పూర్తయినందున ప్రాజెక్టు నిర్మాణమై వంద సంవత్సరాలు అవుతున్న దృష్ట్యా ఆయకట్టు రైతులు శతాబ్ధి వేడుకలను సోమవారం ప్రాజెక్టు వద్ద ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం నుంచి బైక్‌లపై ర్యాలీగా వెళ్లి, ప్రాజెక్టు వద్ద సర్వమత ప్రార్థనలు జరిపారు. ఈ సంబురాల్లో కాంగ్రెస్, తెలుగుదేశం, బీజేపీ నాయకులతోపాటు నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు పాల్గొన్నారు. ప్రార్థనలు జరిపిన అనంతరం ప్రాజెక్టు వద్దనే కేక్‌ను కట్ చేశారు. అలాగే మండల కేంద్రంలో కేక్‌ను కట్ చేసి శతాబ్ధి వేడుకలను జరిపారు. ప్రాజెక్టు వంద సంవత్సరాలైనందున సంబురాలు జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమడుగు సురేందర్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఒడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నా లక్ష్మణ్, ఎల్లారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు ఎల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ జయాజూద్దీన్, మాజీ జడ్పీటీసీ జయరాజ్, బీజేపీ మండల నాయకులు రవి కుమార్, హన్మండ్లుతోపాటు పెద్దఎత్తున రెండు మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికులకు పన్నుపోటు

తొలుత సౌదీ, యూఏఈలో వ్యాట్ ▸▸ కొత్త సంవత్సరం రోజున అమలులోకి..

ఆర్మూర్, జనవరి 1: చాలీ చాలని వేతనాలతో నానా తంటాలు పడుతున్న గల్ఫ్ కార్మికులపై వ్యాట్ పిడుగు పడింది. గల్ఫ్‌లో మొదటిసారి విలువ ఆధారిత పన్ను అమల్లోకి రావడంతో కార్మికులపై ఆర్థిక భారం పడుతుంది. గల్ఫ్‌లోని పెద్ద దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ) మొదటిసారి ఐదు శాతం వ్యాట్ విధించాలని నిర్ణయించాయి. నూతన సంవత్సరం రోజు నుంచి పన్ను విధించాలని నిరయం తీసుకున్నాయి. మస్కట్‌లో 2019 నుంచి వ్యాట్ విధిస్తామని అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. అంటే ఏడాది తర్వాత మస్కట్ ప్రభుత్వం కూడా వ్యాట్ విధించనుంది. ఈ వ్యాట్ వలస కార్మికులకు శరాఘాతం కానుంది. ఇప్పటికే గల్ఫ్‌లో ప్రవాస కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్వదేశంలో పెద్ద మొత్తంలో అప్పుచేసి వెళ్లిన కార్మికులకు అక్కడ సరైన పని దొరకడం లేదు. గతంలో ఉన్న పరిస్థితి ప్రస్తుతం లేదు. వేతనాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. చేసిన అప్పులు తీర్చేందుకు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. ఎక్కువ వేతనం కోసం ఓటీ చేస్తున్నారు. చేసిన అప్పు తీర్చగలిగితే చాలనే ఉదేశంతో వీరున్నారు. తక్కువ వేతనంతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు వ్యాట్ అధిక భారమవుతుంది. వలస కార్మికులు తమ కుటుంబీకుల యోగక్షేమాలు తెలుసుకునేందుకు తరచూ ఫోన్ చేస్తుంటారు. మిత్రులకు ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులు తెలుసుకుంటారు. వీరికి మొబైల్ వినియోగం కూడా భారమైంది. రీచార్జ్, సిమ్‌కార్డులపై పన్నుభారం పడింది. ఎలక్ట్రానిక్ వస్తువులు, బట్టలు, బ్యాగులు, షూ, కాఫీ, ఆన్‌లైన్ షాపింగ్ తదితర వాటిపై వ్యాట్ విధిస్తున్నారు. కార్మికులకు ప్రతీ శుక్రవారం సెలవు కావడంతో సరదాగా తిరిగేందుకు సమయం కేటాయిస్తారు. కార్మికులు ఇక నుంచి సరదాలకు దూరంగా ఉండాల్సిందే. సినిమా, హోటళ్లు, పార్కులు, రిసార్ట్స్ పన్ను పరిధిలోకి వచ్చాయి. బంగారు నగలపై కూడా టాక్స్ పడుతుంది. ఆల్కహాల్, టొబాకో, ఎనర్జీ డ్రింక్స్‌పై పన్నులు చెల్లించడం తప్పనిసరి అయింది.

పెరుగుతున్న ధరలు

కార్మికులు స్వదేశం వచ్చేటప్పుడు వస్తువులు తీసుకుని వస్తుంటారు. బట్టలు, సెల్‌ఫోన్లు, వాచీలు, ఎల్‌ఈడీ టీవీలు, డీవీడీలు, ఇతర గృహోపకరణాలు తీసుకువస్తుంటారు. వీటిపై అక్కడ పన్ను లేదు. వచ్చేటప్పుడు మాత్రమే కస్టమ్స్ పన్ను పడుతుంది. ఇకనుంచి వీటిపై ఐదు శాతం వ్యాట్ చెల్లించాల్సి ఉంటుంది. వ్యాట్‌తో ధరలు పెరిగాయి.

ఎయిర్ టికెట్స్, పాస్‌పోర్టు, వీసాలకు మినహాయింపు

గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్న కార్మికులకు ఎయిర్ టికెట్స్, పాస్‌పోర్టు, వీసాలకు వ్యాట్ నుంచి మినహాయింపునిచ్చారు. ప్రధానంగా ప్రతీయేటా కార్మికులు కంపెనీ సెలవులపై స్వగ్రామాలకు వస్తుంటారు. గల్ఫ్‌కు వెళ్లడం, తిరిగి వచ్చేందుకు విమానయాన టికెట్లు, వీసా తీసుకోవాల్సివుంటుంది. వీటికి పన్ను మినహాయింపు ఉంది. కార్గోలో వస్తువులు పంపినా ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఏటీఎం వినియోగంపై పన్నులేదు. కానీ క్రెడిట్ కార్డులపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

గొర్రెల యూనిట్ల పంపిణీపై థర్డ్ పార్టీ తనిఖీలు

▸▸ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం ▸▸ జిల్లాలో అధ్యయనం చేయనున్న సెస్ సంస్థ



నిజామాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి)

గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. గొర్రెలు పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట వేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ పథకంపై థర్డ్‌పార్టీ తనిఖీలకు ఆదేశాలిచ్చింది. గ్రామాల్లో పరిస్థితి అంచనా వేయాలని అధ్యయనం కోసం సెస్ సంస్థను నియమించింది. ఈ పథకం అమలు ద్వారా గొల్ల కుర్మలలో వచ్చిన మార్పును అంచనా వేయాలని కోరింది. పశు సంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. గొర్రెల రీసైక్లింగ్, పంపిణీలో గోల్‌మాల్ వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆరోపణలు వచ్చాయి. కొనుగోలు నుంచి పంపిణీ వరకు వేల రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. గొర్రెలు తీసుకున్న లబ్ధిదారులు వాటిని కొన్ని రోజులే ఉంచుకుని, ఆ తర్వాత కొంతమంది అమ్ముకోవడంతో ఈ పథకం మరింత పకడ్బందీగా అమలుచేసేందుకు థర్డ్‌పార్టీ దర్యాప్తునకు ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక అధ్యయనాల సంస్థ (సెస్) ఇక అధ్యయనం మొదలుపెట్టనుంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో కూడా థర్డ్‌పార్టీ తనిఖీలు కొనసాగనున్నాయి. జిల్లాలో మొత్తం 19 వేల 625 మంది గొల్ల కుర్మ లబ్ధిదారులను అధికారులు గుర్తించారు. జిల్లాలో మొత్తం 18 సంవత్సరాలు నిండిన వారందరినీ లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. మొదటి విడతగా 9,635 మందికి గొర్రెల యూనిట్లను అందించాలని నిర్ణయించారు. ఇప్పటివరకు 7,635 మందికి గొర్రెలను పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్ కింద 20 గొర్రెలు, ఒక పొట్టేలును అందించారు. ప్రతి యూనిట్‌కు 1.25 లక్షల రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో 75శాతం సబ్సిడీ కాగా, 25 శాతం లబ్ధిదారుని కంట్రిబ్యూషన్ చెల్లించారు. అనంతపూర్ జిల్లా నుంచి ఈ గొర్రెలను కొనుగోలు చేసి వారికి అందించారు. ఈ కొనుగోళ్లలోనూ మొదట గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. తక్కువ వయస్సు, ముసలి గొర్రెలు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. కలెక్టర్ సమక్షంలో గొర్రెలు పంపిణీ జరిగేలా చూశారు. గొర్రెల పంపిణీ తర్వాత బాల్కొండ, కమ్మర్‌పల్లి, కోటగిరి మండలాల పరిధిలో కొంతమంది లబ్ధిదారులు అమ్ముకోవడం, బంధువులకు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. బాల్కొండ మండలం పరిధిలో లబ్ధిదారులు గొర్రెలను అమ్ముకుంటే కేసులు పెట్టారు. చివరికి ఆయా మండలాల పరిధిలోని తహసీల్దార్లు యూనిట్‌వారీగా తనిఖీలు జరిపి, కలెక్టర్‌కు నివేదికలు సమర్పించారు. అన్ని జిల్లాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీ పథకం మరింత సమర్ధవంతంగా అమలు చేసేందుకు థర్డ్‌పార్టీ ఆధ్వర్యంలో తనిఖీలు చేయనున్నారు. వీరు జిల్లాలో ఇప్పటివరకు పంపిణీ చేసిన గొర్రెల యూనిట్ల ఆధారంగా తనిఖీలు నిర్వహించనున్నారు. గొర్రెలు తీసుకున్న లబ్ధిదారులు వాటిని ఎలా పెంచుతున్నారు? ఎన్ని పిల్లలు వేశాయి? అందజేసిన గొర్రెలు లబ్ధిదారులు పెంచుతున్నారా? విక్రయించారా? అనే విషయాలను పరిశీలిస్తారు. గొర్రెల యూనిట్స్ అందించిన లబ్ధిదారుల్లో వచ్చిన మార్పులను కూడా పరిశీలించనున్నారు. గొర్రెల కారణంగా వారి కుటుంబాలు ఆర్థిక బలోపేతమయ్యాయా? ఆ యూనిట్‌దారునికి ఎంత లాభం వచ్చిందనే విషయాలను పరిశీలించి, జిల్లాలవారీగా నివేదికలు ప్రభుత్వానికి అందిస్తారు. ప్రభుత్వం థర్డ్‌పార్టీని నియమించడంతో కొంతమంది లబ్ధిదారులు, అధికారుల్లో ఆందోళన మొదలైంది. సెస్ అధ్యయనం తర్వాత ఏ నివేదిక సమర్పిస్తుంది. ఆ తర్వాతనే అక్రమాలపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

కార్మికుడి మృతికి కారకులెవరు?

▸▸ కార్పొరేషన్‌లో పట్టింపులేని భద్రతా ప్రమాణాలు ▸▸ నిర్లక్ష్యంతో గాలిలో కలుస్తున్న ప్రాణాలు

▸▸ ఫిల్టర్ బెడ్ స్టోర్ రూంలో అక్రమంగా మిథాలిన్ కెమికల్ నిలువ

ఇందూరు, డిసెంబరు31: ఫిల్టర్‌బెడ్ వద్ద జరిగిన కెమికల్ డబ్బా పేలుడులో కార్మికుడి మృతి ఘటనకు కారకులెవరనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమంగా ఫిల్టర్‌బెడ్ వద్ద మిథాలియన్ పైప్‌లను అతికించే కెమికల్ డబ్బాలను అధికారులు నిల్వ ఉంచేందుకు అవకాశం ఇవ్వడంతోనే కార్మికుడు భూమేష్ ప్రాణాలు గాలిలో కలిసాయని పలువురు చర్చించుకుంటున్నారు. నగరంలోని అర్ధభాగం మేరకు తాగునీరందించే ప్రాంతంలో ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండానే ప్రమాదకర, కాలం చెల్లిన కెమికల్‌ను ఫిల్టర్‌బెడ్ పైప్‌లైన్ నిర్మాణ కాంట్రాక్టర్ నిల్వ ఉంచారు. ఫిల్టర్ బెడ్‌లో ఉండాల్సిన సిబ్బందితోపాటు నిర్మాణ కంపెనీ, కార్మికులు అక్రమంగానే ఉంటున్నారు. నిబంధనల ప్రకారం షిఫ్ట్‌ల వారీగా కార్పొరేషన్ సిబ్బంది ఫిల్టర్ బెడ్ వద్ద విధులు నిర్వహించాలి. దీనిని ఎంఈ, ఈఈ, ఏఈ స్థాయి అధికారులు ప్రతినిత్యం పర్యవేక్షిస్తుండాలి. అలాంటివేమీ లేకుండా గత కొన్నేళ్లుగా కాంట్రాక్టర్‌కు సంబంధించిన కార్మికులు అక్రమంగా నివాసం ఉండడం, స్థానిక కార్మికుల సహాయం తీసుకోవడంతోనే ప్రమాదకర కాలం చెల్లిన కెమికల్ డబ్బా పేలి, తనకు సంబంధం లేని కార్మికుడు భూమేష్ దుర్మరణం పాలయిన దుర్ఘటన చోటు చేసుకుంది. అధికారుల తప్పిదంతో కార్మికుడి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి దాపురించిందని కుటుంబీకులు రోదిస్తున్నారు. ఎల్ అండ్ టీ కంపెనీకి చెందిన గుత్తేదారు 2009లో ఫిల్టర్‌బెడ్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు సమాచారం. సదరు కాంట్రాక్టర్ 2015లోనే పంప్‌హౌజ్ నిర్మాణం చేపట్టి నగరపాలక సంస్థకు అప్పగించారని అధికారులు చెబుతున్నారు. అప్పటి నుంచి నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారుకు సంబంధించిన ఉద్యోగులు, కార్మికులు ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో అక్రమంగా నివాసం ఉంటున్నారు. బెడ్, పైప్‌లైన్ నిర్మాణ పనులు జరిగినప్పటినుంచి కార్మికులు సదరు స్టోర్ రూం పక్కనేవున్న రెండు గదుల్లో నివాసముంటూ, నగరంలో పనులు చేపడుతున్నారు. పనులు పూర్తయినప్పటికీ లీకేజీల మరమ్మతు చేపట్టాల్సిన అవసరం ఉందని రెండు గదులు తీసుకున్నారు. తమ సామాగ్రి, సిబ్బంది, కార్మికులు ఉంటూ వస్తున్నారు. అయితే దీనికి ఎటువంటి సంబంధంలేని కార్పొరేషన్ అవుట్ సోర్సింగ్ కార్మికుడు డిసెంబరు 30వ తేదీ శనివారం రోజున జరిగిన కెమికల్ డబ్బా పేలుడు ఘటనలో దుర్మరణం పాలయ్యాడు. అధికారుల ఉదాసీన వైఖరితో కాంట్రాక్టర్‌కు సంబంధించిన సామాగ్రి నగర పాలక సంస్థకు చెందిన ఫిల్టర్ బెడ్ ప్రదేశంలో ఉంచడంతోనే తమ పెద్ద దిక్కును కోల్పోయామని బంధువులు ఆరోపిస్తున్నారు. నగర పాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ కార్మికుడిగా పనిచేస్తున్న నాయక్‌వాడి భూమేష్ (40) దుర్మరణం పాలవడం పలువురిని కలచివేసింది. కార్మికుడి మరణానికి కారకులైనవారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

లీకేజీల మరమ్మతుల కోసం..

ఫిల్టర్ బెడ్ నిర్మాణం 2015లో పూర్తిచేసి నిర్మాణ కంపెనీ కార్పొరేషన్‌కు అప్పగించింది. లీకేజీల మరమ్మతుల కోసం గత రెండు సంవత్సరాలుగా ఫిల్టర్ బెడ్ ప్రాంతంలోని రెండు గదుల్లో కార్మికులు, సిబ్బంది ఉంటున్నారు. కార్మికులకు నివాసం కల్పించాల్సిన బాధ్యత గుత్తేదారులదే. అక్రమంగా నివాసం ఉంటున్న మాట వాస్తవమే. కాలం చెల్లిన కెమికల్ కారణంగానే ప్రమాదం చోటుచేసుకుంది. ఈ కెమికల్‌తో ప్రతినిత్యం కార్మికులు పైపులను అతికిస్తారు. ఇలా జరగడం విచారకరం.

- రషీద్, డిప్యూటీ ఈఈ, నగర పాలక సంస్థ, నిజామాబాద్

ఘనంగా పోచారం ప్రాజెక్టు వందేళ్ల సంబురాలు



ప్రాజెక్టు నీటిలో పూలు వదులుతున్న నల్లమడుగు సురేందర్

నాగిరెడ్డిపేట, జనవరి 1: పోచారం ప్రాజెక్టు వందేళ్ల సంబురాలను జనవరి ఒకటో తేదీన ఆయకట్టు రైతులు ఘనంగా జరిపారు. పోచారం ప్రాజెక్టు 1918 సంవత్సరంలో నిర్మాణం ప్రారంభమై, 1922 సంవత్సరంలో పూర్తయినందున ప్రాజెక్టు నిర్మాణమై వంద సంవత్సరాలు అవుతున్న దృష్ట్యా ఆయకట్టు రైతులు శతాబ్ధి వేడుకలను సోమవారం ప్రాజెక్టు వద్ద ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం నుంచి బైక్‌లపై ర్యాలీగా వెళ్లి, ప్రాజెక్టు వద్ద సర్వమత ప్రార్థనలు జరిపారు. ఈ సంబురాల్లో కాంగ్రెస్, తెలుగుదేశం, బీజేపీ నాయకులతోపాటు నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు పాల్గొన్నారు. ప్రార్థనలు జరిపిన అనంతరం ప్రాజెక్టు వద్దనే కేక్‌ను కట్ చేశారు. అలాగే మండల కేంద్రంలో కేక్‌ను కట్ చేసి శతాబ్ధి వేడుకలను జరిపారు. ప్రాజెక్టు వంద సంవత్సరాలైనందున సంబురాలు జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమడుగు సురేందర్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఒడ్డెపల్లి సుభాష్‌రెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నా లక్ష్మణ్, ఎల్లారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు ఎల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ జయాజూద్దీన్, మాజీ జడ్పీటీసీ జయరాజ్, బీజేపీ మండల నాయకులు రవికుమార్, హన్మండ్లుతోపాటు పెద్దఎత్తున రెండు మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఇన్‌చార్జి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారులు





నిజామాబాద్ జిల్లా జడ్జీ సుజనకు శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీ కార్తికేయ

కామారెడ్డి జిల్లా జేసీ సత్తయ్యకు కేక్ తినిపిస్తున్న కలెక్టర్





..రెవెన్యూ అధికారులు



..సీనియర్ సిటిజన్స్



కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ కమిషనర్



సంబురంగా న్యూ ఇయర్ వేడుకలు

ఉభయ జిల్లాల ప్రజలు సోమవారం న్యూ ఇయర్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి ప్రారంభమైన న్యూఇయర్ వేడుకలు తెల్లవారు వరకు సాగాయి. ప్రధాన రోడ్లు, వీధులు, వ్యాపార సముదాయాల వద్ద న్యూఇయర్ శుభాకాంక్షలను తెలిపే ముగ్గులు, ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. ఉదయం నుంచే ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ నోటిని తీపిచేసుకున్నారు. యువకులు స్నేహితులతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు వేడుకల్లో పాల్గొని యువకుల్లో మరింత జోష్‌ను నింపారు.

..డీఎంహెచ్‌వో



..డీపీఆర్వో



నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర ఆలయంలో భక్తుల సందడి ఇలా..







సిబ్బందితో సెల్ఫీ తీసుకుంటున్న సీపీ కార్తికేయ



సీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు





మాధవనగర్ సాయిబాబా ఆలయంలో

కలెక్టర్ సత్యనారాయణకు నోటుపుస్తకాలు అందజేస్తున్న కామారెడ్డి జిల్లా అధికారులు

ఎత్తిపోయని పథకాలు



» నిర్వహణ కరువైన కామారెడ్డి జిల్లాలోని బొల్లక్‌పల్లి ఎత్తిపోతల పథకం » శిథిలావస్థలో కాలువలు » వృథాగా మారిన ట్రాన్స్‌ఫార్మర్

» పట్టించుకోని స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు

'ఆంధ్రజ్యోతి' పరిశీలన



ధ్వంసమైన ఎత్తిపోతల కాలువలు

పిట్లం, జనవరి 1: కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ బ్రిడ్జి కింద భాగాన గల మంజీరా నదిపై 33 సంవత్సరాల క్రితం బొల్లక్‌పల్లి గ్రామ రైతుల కోసం గత ప్రభుత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బొల్లక్‌పల్లి ఎత్తిపోతలను నిర్మించినారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బొల్లక్‌పల్లి గ్రామ రైతుల అభివృద్ధి కోసం ఎత్తిపోతల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణం చేపట్టింది. ఈ లిఫ్ట్ ద్వారా 300 ఎకరాల్లో రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పుష్కలంగా నీరు అందడంతో పంటలు అధికంగా పండించేవారు. మంజీరా నది పక్కనే ఈ ఎత్తిపోతలు నిర్మించడంతో రెండు పంటలు రైతులకు పండేవని ఆ గ్రామ రైతులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 13 లక్షల 035 వ్యయంతో, డీఆర్‌డీఎ సబ్సిడీతో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఈ పథకం ద్వారా 300 ఎకరాలను భూమి సాగులోకి వచ్చినాయని రైతులు తెలిపారు. 31 సంవత్సరాల క్రితం నిర్మించిన ఎత్తిపోతల పథకం నిర్వహణ సక్రమంగా లేక ఎత్తిపోతలు కోతలే అన్నట్లుగా మారింది. ఒక ఎకరానికి 500 రూపాయలు అదనంగా కాగా, రైతులకు 425 రూపాయలు సబ్సిడీ ఇచ్చేవారు. ఎకరం కలిగిన రైతులు 75 రూపాయలు చెల్లించేవారు. కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వం సబ్సిడీ తొలగించి, పూర్తిస్థాయి నిర్వహణ బాధ్యతలు రైతులకు అప్పగించింది. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మూలన పడింది. అప్పటి కలెక్టర్ ఊర్మిళా సుబ్బారావు 1984 సంవత్సరంలో దీనిని ప్రారంభించారు. ఇందులో భాగంగా 300 ఎకరాలకు సాగు నీరు అందించడానికి కుడి, ఎడమ కాలువలు, పైప్‌లైన్ 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్, రూంలను ప్రభుత్వం నిర్మించింది. అప్పట్లో నిర్మించిన కుడి కాలువ (1.35 కిలో మీటర్లు), ఎడమ కాలువ (1.80కిలో మీటర్లు) పూర్తిగా అనవాలు కోల్పోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎత్తిపోతలకు పూర్వ వైభవం తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

ఎత్తిపోతల పథకాన్ని వినియోగంలోకి తీసుకురావాలి..

- చిన్న సాయిలు, రైతు, కామారెడ్డి జిల్లా



ఇటీవల ప్రభుత్వం కోట్లాది రూపాయలతో చెరువులకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. దానిలో భాగంగానే 33 సంవత్సరాల క్రితం నిర్మించిన బొల్లక్‌పల్లి ఎత్తిపోతల పథకానికి కూడా నిధులు కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలి.

ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వ నిర్లక్ష్యం..

- కిష్టయ్య, రైతు, కామారెడ్డి జిల్లా



ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతోనే ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందడం లేదు. లక్షల రూపాయలతో నిర్మించిన పథకం వృథాగా మారింది. ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. నీరందక కొన్నిప్రాంతాల్లో భూములు బీడుగా మారుతున్నాయి. కాలువలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రభుత్వం స్పందించి కాలువలకు మరమ్మతులు చేసి సాగు నీరందించాలి.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR INORBIT MALL 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR CENTRAL MALL 10.05,1.25,4.20,7.55,10.50
PVR FROUM MALL 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemas AMEERPET 11.30,1.30,7.45,10.45
Cinemas SHAMEERPET 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis KUKATPALLY 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

ASIAN CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX BVK 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేమి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్

తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెపం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ

సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల

విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మి ఎ/సి - కోస్గి

హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు
నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల

లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు
ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ
రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ్

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS	10.00,3.30,8.40,11.15
PVR INORBIT MALL	10.40,5.25,8.10,10.50
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 1.50,10.50
PVR CENTRAL MALL	పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR FROUM MALL	10.15,1.35,4.25,8.00,10.50
INOX	ఎ/సి - 2.00,5.20,10.30
INOX	కాచిగూడ - 1.15,7.20
Cinemas AMEERPET	11.15,8.00,10.40
Cinemas SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis KUKATPALLY	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis CCPL-MALKAJGIRI	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ATTAPUR	10.30,1.20,3.40,7.15
Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30
MIRAJ	ఎ/సి - 10.45,4.15,11.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN CINE SQUARE UPPAL	10.45,1.50,4.50,7.40,10.40
ASIAN CINEPRIDE	11.30,2.45,6.30,9.45
ASIAN MULTIPLEX KUKATPALLY	- 11.00,1.50,4.50,7.40
ASIAN CINEMAS	అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown	మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI SECUNDERABAD	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
BVK MULTIPLEX	11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHAHENSHAH	చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN CINEMAS	10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

ASIAN LAXMI KALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
PVR FROUM MALL ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00 AM
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.30 AM

వెంకటరామ 70 ఎ/సి - వరంగల్
సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం
శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట
శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

విహార యాత్రలో విషాదం

▸▸ అశ్వారావుపేట సమీపంలో వాజిద్‌నగర్ విద్యార్థి మృతి

అశ్వారావుపేట రూరల్/టౌన్, జనవరి 1: కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన శ్రీ రేణుకా వృత్తివిద్యా కళాశాలకు చెందిన సందీప్(17) అనే విద్యార్థి అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి సమీపంలో విద్యుదాఘాతంతో విద్యార్థి మృతిచెందాడు. కళాశాలకు చెందిన దాదాపు 72మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు గతేడాది డిసెంబరు 29న విహారయాత్రకు బయలుదేరారు. విద్యార్థులంతా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పర్యాటక ప్రాంతాలను చూసేందుకు బయలుదేరారు. భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామిని దర్శించుకుని తిరిగి బాన్సువాడ వెళ్లేందుకు బయలుదేరారు. విద్యార్థులంతా అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి సమీపంలో గల ముత్యాలమ్మ ఆలయం వద్ద ఆగి స్నానాలు చేద్దామని భావించారు. రహదారిపై బస్సు ఉండగా వాహనం గుడిముందుకు వెళ్లింది. వాహనంలో 11మంది ఉండగా అందరూ దిగగా వాహనంపై ఉన్న బ్యాగ్‌లను తీద్దామని మొడే సందీప్, గుండా సతీశ్ వాహనం ఎక్కారు. అక్కడే వినాయకపురం నుంచి ఊట్లపల్లికి విద్యుత్తు సరఫరా చేసే 11కె.వీ వైర్లు ఉన్నాయి. తీగలు తక్కువ ఎత్తులో ఉండటం, విద్యార్థులు గమనించకపోవటంతో సందీప్‌కు విద్యుత్తు తీగలు తాకాయి. దీంతో వాహనానికి విద్యుత్తు ప్రసరణ కావటంతో వాహనంపైన ఉన్న మరో విద్యార్థి గుండా సతీశ్ విద్యుదాఘాతానికి గురయ్యాడు తీవ్రగాయాలపాలైన సందీప్, సతీశ్‌ను అశ్వారావుపేటలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స అందిస్తుండగా మొడే సందీప్ మృతిచెందాడు.

ఆర్టీసీ బస్సుల సమాచారం

నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి ఆయా ప్రదేశాలకు వెళ్లే బస్సుల వివరాలు

తిరుపతి, సూపర్ లగ్జరీ	మ.1 గంటలకు
షిరిడి, డీలక్స్	రా.7.30 నిమిషాలకు
భద్రచలం, సూపర్‌లగ్జరీ	సా.4.30 నిమిషాలకు
బెంగూళూర్, గరుడప్లస్	సా.4.30 నిమిషాలకు
బెంగూళూర్,సూపర్‌లగ్జరీ	మ.2.30 నిమిషాలకు
గుంటూర్,సూపర్‌లగ్జరీ	సా.5.30,6.00,రా.7.30 నిమిషాలకు
గుంటూర్, డీలక్స్	సా.4గంటలకు
గుంటూర్ వయా సిద్దిపేట	సా.5.50 నిమిషాలకు
నాగ్‌పూర్,సూపర్‌లగ్జరీ	రా.7.30 నిమిషాలకు
ముంబాయి,ఎక్స్‌ప్రెస్	మ.12.30 నిమిషాలు
పామూరు,సూపర్‌లగ్జరీ	సా.4.15 నిమిషాలకు
పాముురు, డీలక్స్	మ.2గంటలకు
హైదరాబాద్ మీదుగా...	
శంషాబాద్,సూపర్‌లగ్జరీ	మ.12 గంటలకు
శంషాబాద్,గరుడ	సా.5గంటలకు
శంషాబాద్,ఇంద్ర(సికింద్రాబాద్)	రా.7గంటలకు, 7.30 నిమిషాలకు
జూబ్లీ బస్టాండ్‌కు,ఇంద్ర	ప్రతి30నిమిషాలకుఒకబస్సు ఉంది
సికింద్రాబాద్,సూపర్‌లగ్జరీ	ప్రతి30నిమిషాలకు ఒక బస్సు ఉంది.

జిల్లాస్థాయి అధికారుల ఫోన్ నంబర్లు (నిజామాబాద్)

కలెక్టర్	9491036933
పోలీస్ కమిషనర్	9440795400
ఏజేసీ	9491036090
డీపీవో	9849900112
డీఆర్వో	9491036911
జడ్పీసీఈవో	9849900106
డీఈవో	9849909118
జేడీఏ	8886612733
ఎస్ఈ,ఆర్‌డబ్ల్యూఎస్	8297515178
పీడీ,డ్వామా	7096610001
పీడీ,ఐకేపీ	9666617999
పీడీ,హౌసింగ్	7799721162
పీడీ,ఐసీడీఎస్	9440814550
ఐసీపీఎస్ అధికారి	8332984789
ఈడీ,బీసీ కార్పొరేషన్	9848060990
ఎస్సీ సంక్షేమాధికారి	9849903697
బీసీ సంక్షేమాధికారి	9492207072
ఎస్టీ సంక్షేమాధికారి	9849903697
మైనార్టీ సంక్షేమాధికారి	9890957028
వికలాంగుల సంక్షేమాధికారి	9618404386
ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో	8008553950
ఆరోగ్యశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి	9849902469
ఆర్వీఎం జిల్లా ఇన్‌చార్జి అధికారి	9849909141
డీఎస్‌వో	8008301506
సివిల్ సప్లయ్ డీఎం	7702003540

జిల్లాస్థాయి అధికారుల ఫోన్‌నంబర్లు (కామారెడ్డి)

ఎస్పీ	8332931100
డీఎస్పీ, కామారెడ్డి	9440795426
డీఎస్పీ, ఎల్లారెడ్డి	9440895000
ఎస్‌హెచ్‌వో, కామారెడ్డి	9440795423
సీఐ, కామారెడ్డి రూరల్	9440795410
సీఐ, భిక్కనూరు	9440795413
సీఐ, బిచ్కుంద	9440795455
సీఐ, బాన్సువాడ	9440795454
ఎస్‌హెచ్‌వో, బాన్సువాడ	9440795462
సీఐ, ఎల్లారెడ్డి	9440795445
సీఐ, సదాశివనగర్	9490618012
ఎస్సై, కామారెడ్డి	9490618028
ఎస్సై, దేవునిపల్లి	9440795437
ఎస్సై, మాచారెడ్డి	9440795441
ఎస్సై, రామారెడ్డి	9550446400
ఎస్సై, భిక్కనూరు	9440795427
ఎస్సై, బీబీపేట	9490618015
ఎస్సై, దోమకొండ	9440795422
ఎస్సై, రాజంపేట	9490663669
ఎస్సై, సదాశివనగర్	9440795425
ఎస్సై, తాడ్వాయి	9440795428
ఎస్సై, గాంధారి	9440795465
ఎస్సై, ఎల్లారెడ్డి	9440795463
ఎస్సై, నాగిరెడ్డిపేట	9440795466
ఎస్సై, లింగంపేట	9440795464
ఎస్సై, బాన్సువాడ	9490618001
ఎస్సై, బాన్సువాడ	9490618686
ఎస్సై, బీర్కూర్	9440795461
ఎస్సై, పిట్లం	9440795459
ఎస్సై, నిజాంసాగర్	9440795460

వైద్యశాలలు (నిజామాబాద్)

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి	08462 231111
శశాంక్ ఆస్పత్రి	250513
ప్రగతి ఆస్పత్రి	221398
వాసవి ఆయుర్వేదిక్	9000686300
అమృతలక్ష్మీ	9849453055
వైష్ణవి ఆస్పత్రి	9014509954
పీబీకృష్ణమూర్తి భారతి క్లినిక్	221934
పాజిటివ్ హోమియోపతి	657721
ఆశీర్వాద్, సరస్వతినగర్,	220322
హైటెక్ హోమియోకేర్	235419
మ్యాక్స్‌క్యూర్ నిహారిక ఆస్పత్రి	8008158181
పట్టణ ఆరోగ్య కేంద్రం, ఇంద్రాపూర్	9346645161
పట్టణ ఆరోగ్య కేంద్రం,దుబ్బ	9396445789
పట్టణ ఆరోగ్య కేంద్రం, వినాయక్‌నగర్	9396424462
పట్టణ ఆరోగ్య కేంద్రం, మాలపల్లి	9848282993

అంబులెన్స్

శ్రీ ద్వారకామాయి ఆస్పత్రి నిజామాబాద్	7729999030
లైఫ్‌లైన్ అంబులెన్స్, నిజామాబాద్	9848070402
సాయి స్మార్ట్ అంబులెన్స్, ఖలీల్‌వాడి	9177944757
ఎస్ఆర్ అంబులెన్స్, ఖలీల్‌వాడి	8008502138
అఖిల అస్పత్రి, కామారెడ్డి	9849094740
ఎంజీ ఆస్పత్రి, కామారెడ్డి	08463-223333
ప్రగతినగర్ హోమ్	9849863136,
	08462-236487
ఇందూరు క్యాన్సర్ ఆస్పత్రి, అంబులెన్స్	08462-202010
బాంబే నర్సింగ్‌హోమ్	08462-220393
ప్రగతి ట్రస్టు అంబులెన్స్	08462-220393

డయాగ్నస్టిక్ సెంటర్స్ ఫోన్ నంబర్లు

శైలజా డయాగ్నస్టిక్ సెంటర్	08462 - 229011
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462 -222288
థైరోకేర్ డయాగ్నస్టిక్ సెంటర్, నిజామాబాద్	9014339146
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462 -222255
ఎస్ఎన్ డయాగ్నస్టిక్ సెంటర్	9951324841
రాజ్యలక్ష్మీ డయాగ్నస్టిక్‌సెంటర్	9494140990
శ్రీ సురక్ష డయాగ్నస్టిక్ సెంటర్	9949143278
శ్రీ వెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్	08462-221960
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222288
గంగా డయాగ్నస్టిక్ సెంటర్	08462-223666
శ్రీలేఖ డయాగ్నస్టిక్ సెంటర్	08462-229011
శ్రీడయాగ్నస్టిక్ సెంటర్	08462-222628

మెడికల్ షాపులు

అరుణ్ ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462 - 255255
అపోలో ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462 - 221011
హెరిటో ఫార్మసీ,నిజామాబాద్	9247009705
హెరిటో ఫార్మసీ,కామారెడ్డి	08468 -223333
లక్ష్మీ మెడికల్, బడాబజార్,నిజామాబాద్	08462-232827
అపోలో ఫార్మసీ, బడాబజార్,నిజామాబాద్	08462-251178
మెట్రో, ఖలీల్‌వాడీ, నిజామాబాద్	9297009705
అపోలో మెడికల్, ఖలీల్‌వాడి,నిజామాబాద్	9177333848
మెడ్‌ప్లస్	236913
మమత మెడికల్, ఆర్మూర్	223295
శ్రీదేవి మెడికల్ , ఆర్మూర్	225369

ఆంధ్రజ్యోతి 16
నిజామాబాద్ • మంగళవారం 2 జనవరి 2018
www.andhrajyothy.com

సిరికొండలో చెక్కుల పంపిణీ



సిరికొండ, జనవరి1: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సిరికొండలో ఎంపీపీ బోయిడి మంజుల ప్రకాష్ సోమవారం పంపిణీ చేశారు. సిరికొండలో రాజేందర్, హుస్సేన్‌నగర్‌లో సాయవ్వ, పందిమడుగు గ్రామానికి చెందిన ఒకరికి ఎంపీపీ చెక్కులను అందజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



తెలంగాణ గంగపుత్ర సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బాజిరెడ్డి



ఇందల్వాయిలో జాతీయ రహదారిపై కేక్‌కట్ చేస్తున్న ఎస్సై



నూతన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వరకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబసభ్యుల మధ్య వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం రూరల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలు, పార్టీ శ్రేణులు బాజిరెడ్డి నివాసానికి వచ్చి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గంగపుత్ర సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బాజిరెడ్డి ఆవిష్కరించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి: 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌కు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ, నర్సయ్య, లింగం, అంజయ్య, హరికిషన్, లక్ష్మినర్సయ్య, నయీం, సురేష్ తదితరులు ఉన్నారు.

..జాతీయ రహదారిపై ఎస్సై

2018 సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ సోమవారం అర్ధరాత్రి 12.01 నిమిషాలకు ఇందల్వాయి జాతీయ రహదారిపై టోల్‌గేట్ వద్ద ఎస్సై రాజశేఖర్ నూతన సంవత్సర వేడుకల కేక్‌ను కట్ చేశారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలను గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. 2018 నూతన సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు.

కార్యకర్తల మధ్య ఎమ్మెల్సీ నూతన సంవత్సర సంబరాలు

మోపాల్: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం తన నివాసంలో ఎమ్మెల్సీ భూపతి రెడ్డి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల మధ్య కేక్‌కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్య క్షుడు కవిత లక్ష్మణ్, ఎంపీటీసీలు సుభాష్, మహమూద్, వెంకట్‌రాం, రవీందర్, రాజలింగం, లక్ష్మణ్, సాయన్న, జనార్ధన్, గంగాధర్, నారాగౌడ్, పోశెట్టి, రవి పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని కేక్ కటింగ్‌లు చేశారు. సోమవారం మండలంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేను టీఆర్ఎస్ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ధర్పల్లి ఎంపీపీ ఇమ్మడి గోపి, పార్టీ మండల అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, ధర్పల్లి సింగిల్‌విండో ఛైర్మన్ కిశోర్‌రెడ్డి, ఎంపీటీసీ సుజావుద్దీన్, టీఆర్ఎస్ నాయకులు రాజ్‌పాల్, ఉప సర్పంచ్ బద్దం, చిన్నగంగారెడ్డి, రవి, గోవింద్ పల్లి సర్పంచ్ సుమలత రవి ఉన్నారు.

ఇంటర్వ్యూ

12 గ్రామాల్లో భూ ప్రక్షాళన పూర్తి



రమేష్, తహసీల్దార్, ధర్పల్లి

ఆంధ్రజ్యోతి: మండలంలో భూప్రక్షాళన ఎంతవరకు జరిగింది?

తహసీల్దార్: మండలంలోని 12 గ్రామాల్లో భూ ప్రక్షాళన పూర్తయింది. రెండు టీమ్‌లుగా విడిపోయి భూప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టాం. రైతుల నుంచి మంచి స్పందన లభిస్తుంది.

ఆంధ్రజ్యోతి: మండలంలో ప్రభుత్వ భూములు ఎన్ని వేల ఎకరాల వరకు ఉన్నాయి?

తహసీల్దార్: మండలంలోని 12 గ్రామాల్లో దాదాపు 4500 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని గుర్తించాం.

ఆంధ్రజ్యోతి: అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేస్తున్నారా?

తహసీల్దార్: 2007 జనవరి 29లోపు పొజిషన్‌లో ఉన్న భూములను మాత్రమే రెగ్యులరైజ్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రెగ్యులరైజేషన్‌కు సంబంధించి ఏమైనా నిబంధనలను ఉన్నాయా?

తహసీల్దార్: రెగ్యులరైజ్‌కు సంబందించి బిలో పవార్టిలైన్‌లో ఉన్నవారితో పాటు భూమిలేని నిరుపేదలకు రెగ్యులరైజ్ చేసేందుకు వీలు కల్పిస్తున్నాం. మరిన్ని వివరాలకు తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలి.

ఆంధ్రజ్యోతి: బయోమెట్రిక్ విధానం వల్ల ఎంతమేరకు అక్రమాలు తగ్గాయి?

తహసీల్దార్: బయోమెట్రిక్ విధానం వల్ల అర్హులు మాత్రమే రేషన్ షాపులో సరుకులు తీసుకునేందుకు వస్తున్నారు. దాదాపు ఒక్కో రేషన్ షాపులో 10 నుంచి 30 శాతం మేర బియ్యం మిగులు కనబడుతుంది.

(ధర్పల్లి, జనవరి 1)

రేపటి నుంచి గ్రామ సభలు

జక్రాన్‌పల్లి, జనవరి 1: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 3 నుంచి 8వ తేది వరకు గ్రామ సభలను నిర్వహించాలని ఈవోపిఆర్‌డి శాంతికుమార్ తెలిపారు. 3న కేశ్‌పల్లి, మనోహరబాద్, 4న అర్గుల్, బ్రాహ్మణ్‌పల్లి, కలిగోట్, పడకల్, పుప్పాలపల్లి, 5న చింతలూరు, కొలిప్యాక్, మునిపల్లి, నారాయణపేట్, 6న లక్ష్మాపూర్, సికింద్రాపూర్, తొర్లికొండ, 8న జక్రాన్‌పల్లిలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కంపుకొడుతున్న మండల పరిషత్ మూత్రశాలలు

- మూత్రం చేయడానికి భయపడుతున్న గ్రామీణులు



నిజామాబాద్ ఎంపీపీ కార్యాలయం.. అపరిశుభ్రంగా మారిన మూత్రశాలలు

మోపాల్, జనవరి1: గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నపుడే మనిషి ఆరోగ్యవంతంగా ఉంటాడని చెప్పి అందువల్ల కార్యాలయాల్లో మూత్రశాలలు నెలల తరబడి కంపు కొడుతున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని గ్రామీణ ప్రజలు మండిపడుతున్నారు. నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మూత్రశాలల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఇదే కార్యాలయంలోని మీటింగ్‌హాల్లో రెండు, మూడుసార్లు సమావేశాలను నిర్వహిస్తారు. సమావేశాలకు గ్రామీణ మహిళలతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు వస్తుపోతుంటారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న మూత్రశాలల దుర్వాసన కంపుకోడుతున్న ఇందులో మూత్రం చేయడానికి ఇటు మహిళలు, ప్రజాప్రతినిధులు భయపడుతున్నారు. దేశ వ్యాప్తంగా స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పడమే తప్ప కార్యాలయాల్లో ఉన్న మూత్రశాలలను పరిశుభ్రంగా ఉంచడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇకపోతే అధికారులు, ఎంపీపీ ఉండే వారి మూత్రశాలలను శుభ్రంగా ఉంటుతున్నారే తప్ప ఇతరులు పోయే మూత్రశాలలను శుభ్రంగా ఉంచడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, సర్పంచ్ మూత్రశాలలను శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

గిరిజనుల భూములను కాపాడండి సారూ

- ఎమ్మెల్యే బాజిరెడ్డికి వినతి

మోపాల్, జనవరి 1: మండలంలోని ఎల్లమ్మ కుంట సమీపంలో సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను కాపాడాలని సోమవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు గిరిజనులు వినతిపత్రాన్ని సమర్పించారు. తాము సాగు చేసుకుంటున్న భూమి ఫారెస్టు శాఖదని హద్దు వేసి పోతున్నారని గిరిజనులు ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్నో సంవత్సరాల నుంచి భూమిని సాగు చేసుకొని బతుకుతున్నామని వారు పేర్కొన్నారు. ఇప్పుడు ఫారెస్టు శాఖ అధికారులు వచ్చి తమ భూమిలో ఎలాంటి సాగు చేయవద్దని చెబుతున్నారన్నారు. అంతా నిరుపేద గిరిజనులే సాగు చేస్తున్నారని సర్పంచ్ సంజీవ్‌గౌడ్ ఆధ్వర్యంలో గిరిజనులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఎలాగైనా తమ భూములను రక్షించాలని కోరారు.

పదవీ విరమణ ఓ అపురూప ఘట్టం: కమాండెంట్ సాంబయ్య

డిచ్‌పల్లి, జనవరి 1: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని పదవీ విరమణ ఓ అపురూప ఘట్టమని తెలంగాణ 7వ పోలీసు బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య అన్నారు. సోమవారం రాత్రి తెలంగాణ బెటాలియన్‌లో పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ రమేష్, రాజేశ్వర్‌ల పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన జవాన్లు సమాజ సేవ కోసం తనవంతు సహకారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రమణ, దేవీదాస్, సంజయ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కేసీఆర్ ఆశయం: టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యంరెడ్డి

మోపాల్, జనవరి1: రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని మోపాల్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామ ముత్యంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బోర్గాం(పి) గ్రామంలో రైతు వ్యవసాయ పొలాల్లో మోటార్లకు ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తీసివేసి విద్యుత్ అధికారులకు అందజేశారు. సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటును సరఫరా చేస్తానని చెప్పడంతో రైతుల్లో సంతోషం పెరిగిందని ఈగ శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి, గుత్ప రఘు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ ముత్యంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్గాం(పి) టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుత్ప రఘు, అభిలాష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్సారెడి ఉన్నారు.

ముప్కాల్‌లో చర్చి ఆధునికీకరణ పనులకు భూమి పూజ

బాల్కొండ, జనవరి 1: ముప్కాల్ మండల కేంద్రంలోని చర్చీ ఆధునీకరణ కోసం చేపట్టే పనులను సోమవారం ఎంపీపీ అర్గుల రాధ చిన్నయ్య, సర్పంచ్ ముస్కు భూమేశ్వర్ భూమి పూజ చేశారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో చర్చీ ఆధునీకరణ కోసం రూ.5 లక్షలు మంజూరు చేశారని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సామ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు ఉన్నారు


చర్చి ఆధునికీకరణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

సంక్షిప్తం

రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



నందిపేటలో బ్రీతింగ్ ఎనలైజర్ ద్వారా మందుబాబులను పరీక్షిస్తున్న ఎస్‌ఐ

నంది పేట,జనవరి 1: రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ వారణాసి సంతోష్ కుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి నూతన డిసెంబర్ 31 వేడుకల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్తికేయ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బ్రీతింగ్ ఎనలైజర్ ద్వారా మందు బాబులను పరీక్షించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురుపై కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అలాగే రోడ్లపై మద్యం సేవిస్తే వారిపై సైతం కేసులు నమోదు చేస్తామని చెప్పారు. వారికి కూడా జైలుకే పంపుతామని హెచ్చరించారు. హెల్మెట్, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహ నాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని తెలి పారు. అవసరమైతే జైలుకే పంపుతామని ఎస్‌ఐ హెచ్చరించారు.ప్రయాణికులు సహకరించాలని ఎస్‌ఐ సంతోష్ కుమార్ చెప్పారు.

బాల్కొండలో భక్తులతో ఆలయాల కిటకిట

బాల్కొండ, జనవరి 1: నూతన సంవత్సరం పురస్కరించుకుని బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని గ్రామాల్లో ఆలయాలు భక్తులతో సోమవారం కిట కిట లాడాయి. బాల్కొండ శివాలయం, కిసాన్‌నగర్ రామ మందిరం, ముప్కా ల్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పడి లేచిన మర్రి చెట్టు వద్ద భక్తులు పూజలు చేసేందుకు బారులు తీరారు. నూతన సంవత్సరం సందర్భంగా పిల్లా పాపలతో ఆలయా లను దర్శించుకుని పూజలు చేశారు. పురోహితులు ఆలయాల్లో వేధ మంత్రో చ్ఛారణలతో అభిషేకం, అర్చనలు నిర్వ హించారు.

శివాలయంలో ప్రశాంత్ రెడ్డి యువసేన ప్రత్యేక పూజలు

బాల్కొండ, జనవరి 1: మిషన్ భగీరథ వైస్ చెర్మెన్ వేముల ప్రశాంత్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా కిసాన్‌నగర్ శివాలయంలో ప్రశాంత్ యువసేన నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వివాహ వార్షి కోత్సవాలు మరిన్ని జరుపుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. శివాలయంలో అభిషేకం, అర్చ నలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో యువ సేన నాయకులు వెంక టేష్, వేణు గౌడ్, స్వామి నాథ్, శేఖర్, రఘు, శ్రీరామ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'రైతు సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం కృషి'

ఏర్గట్ల, జనవరి 1: రైతులు సంక్షేమం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ పాలన కొనసాగుతుందని టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల పూర్ణానందం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పడుతున్న కష్టాలను చూసి సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రాలకు 24 గంటల కరెంట్ అందజేస్తున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన ఏర్గట్ల మండలంలో మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పోచంపాడ్ నుంచి మండలానికి రూ. 50 లక్షలతో కొత్త లైన్‌ను ఏర్పాటు చేయించారన్నారు. అంతే కాకుండా మండల కేంద్రంతో పాటు, బట్టాపూర్, తడపాకల్, తాళ్లరాంపూర్, గుమ్మిర్యాల్ గ్రామాల్లోని సబ్‌స్టేషన్‌లలో రూ. 2 కోట్ల 10లక్షలతో పవన్ ట్రాన్స్‌ఫార్మన్‌లను మంజూరి చేయించారని అన్నారు. అలాగే తాళ్ల రాంపూర్ ఒడ్డెర కాలనీకి రూ. 1లక్ష 20వేలు, తొర్తి ఒడ్డెర కాలనీలో రూ. 1 లక్ష 10వేలతో కాలనీ వాసులకు స్థలం కేటాయించి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ రాష్ట్ర అంధకారం అవుతుందని నీతులు చెప్పిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర అభివృద్ధిపై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిపై, టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై స్థాయికి మించి వ్యక్తిగత విమర్శలు చేస్తున్న నాయకులు అభివృద్ధి చూసి కళ్లుతెరవాలన్నారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న 24 గంటల విద్యుత్‌ను రైతులు వినియోగించుకోవాలని దీని కోసం రైతులు వారి వ్యసాయాక్షేత్రాల్లో ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్‌లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని వారు కోరారు. రైతుల కోసం నిరంతర విద్యుత్‌ను అందిసున్న ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి టీఆర్‌ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల లింగారెడ్డి, కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల కోఆర్డినేటర్ అంజిరెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, లిఫ్ట్ చైర్మన్ నోముల సత్యం రెడ్డి, బద్దం ప్రభాకర్, దేవన్న యాదవ్, జైనోద్దీన్, వడ్ల గంగాధర్, గ్రామ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజారం సహదేవ్, ఆశిరెడ్డి శ్రీనివాస్, దొబ్బల రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.


టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతన్న పూర్ణానందం

'24 గంటల నిరంతర విద్యుత్ ఇస్తున్న కేసీఆర్‌కు ధన్యవాదాలు'

కమ్మర్‌పల్లి, జనవరి 1: గత ప్రభుత్వాలు వ్యవసాయరంగానికి కరెంటు కోతలు విదుస్తు రైతులను రోడ్డెక్కేలా చేస్తే ఎన్నికల్లో ఇచ్చి హమీలను కేవలం మూడున్న ఏళ్లలో సాదించి రైతులకు 24 గంట విద్యుత్ ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతుల పక్షణ కమ్మర్‌పల్లి మండల టీఆర్‌ఎస్ అద్యక్షుడు లుక్కగంగాధర్ ఒకప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించి నాటికి లోటువిదుఉవ్యత్‌గా ఉండే రాష్ట్రన్ని కేసీఆర్ తన కృషి పట్టుదలతో నిరంతర విద్యుత్ అందించే రాష్ట్రంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. కేవలం మూడున్నర ఏళ్లలో వ్యవసాయ రంగానికి ఽకసనుఉ౽రెఎఎప్పపాటుకూడ కరెంటు పోకుండా 24 గంటల పాటు నిరంతరాయంగా సరఫరాచేయించిన ఘనత దేశవ్యాప్తంగా కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు కనీసం మూడు గంటలు కూడ కరెంటు ఇవ్వని దుస్పరినామాలను రైతులు ఎదుర్కొన్నారని కరెంటు అడిగిన రైతుల్ని కాల్చిచంపిన చరిత్ర గత పాలక ప్రభుత్వాలకు ఉందన్నా విషయాన్ని వివరిస్తు బషీర్‌బాగ్ దుస్సఘటనను ఆయన గుర్తుచేశారు. తెలంఆణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చేందుకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న కేసీఆర్ రైతులకు ఒక వైపు సాగునీరు, మరోవైపు భూప్రక్షళన లాంటి కార్యక్రమాల అమలుతో రైతులుకు నిరంతరంగ 24 గంట పాటు విద్యుత్ అందిస్తున్నారని పెర్కోన్నారు. ఈ ప్రక్రిలో భాగంగా రాబోవు రోజుల్లో విద్యుత్ మిగులు రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అవతరిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాబోయో కాలం రైతే రాజుగా చూడడం కేసీఆర్ లక్ష్యంగా పనిచేయడం తెలంగాణ రైతుల అదృష్టమన్నారు. త్వరలోనే తెలంగాణ ప్రానికానికి ఇంటింటికి మంచినీరందిచే యత్నంలో తలమానికులైఉన్న బాల్కొండ నియోజికవర్గ అభివృదికి కట్టుబడి ఉన్న మిషన్‌భగీరథ వైస్ చైర్మన్‌కు నియోజిక వర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

పిచ్చిమొక్కల మధ్య కన్పించని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్వార్టర్


పిచ్చిమొక్కల మధ్య కానరాకుండా మిగిలిన ఆర్‌ఐ క్వార్టర్

భీమ్‌గల్, జనవరి 1: భీమ్‌గల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం కానరాకుండా పోయింది. కార్యాలయం వెనుక ఖాళీ స్థలం ఎక్కువగా ఉండడంతో ఎక్కువ పెరిగి నిర్వహణ లోపంతో అవి ఖాళీ స్థలంలో నిర్మించిన ఆర్‌ఐ క్వార్టర్ కానరాకుండా తయరైంది. గతంలో ఈ స్థలంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటినప్పటికి వాటిని సంరక్షించడంలో అధికారులు విఫలం అయ్యారు. దీంతో నాటిన మొక్కలు ఎండిపోయి పిచ్చిమొక్కలు అధికంగా పెరగడంతో ఖాళీ స్థలం అంతా గజిబిజిగా తయారైంది. ఖాళీ స్థలంలో వెనుకు భాగంగా గతంలో తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు నివారం ఉండే విధంగా ప్రభుత్వం క్వార్టర్లను నిర్మించగా ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారిపోయాయి. తహసీల్దార్ క్వార్టర్‌లో తాత్కాలిక అవసరాల కోసం సబ్‌ట్రెజరి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆర్‌ఐ క్వార్టర్ ఎలాంటి అవసరాలకు ఉపయోగ పడే విధంగా లేకపోవడం ఆ భవనం పూర్తి నిరుపయోగంగా మారిపోయింద.ఖాళీ స్థలంలో గతంలో కామ్‌దార్‌ల ద్వారా అధికారులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించేవారు. ఇటీవల భూప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు కామ్‌దార్‌ల సహితం అధికారులకు సహకరించేందుకు వెళ్లిపోవడంతో కార్యాలయ ఆవరణ అంద వికారంగా మారిపోయింది. అధికారులు వెంటనే తగు విధంగా చర్యలు చేపట్టి కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగింపజేసీ మొక్కలను నాటించి వాటిని సంరక్షిస్తే పచ్చదనంతో పాటు పరిసరాలు అందంగా ఉంటాయని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

భీమ్‌గల్‌లో నూతన సంవత్సర వేడుకలు

భీమ్‌గల్, జనవరి 1: 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల కేంద్రంలోని యువకులు నూతన సంవత్సర వేడు కులను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరానికి ఘనంగా ఆహ్వానం పలికే విధంగా కేక్‌లు కట్ చేసి ప్రతీ ఒక్కరికి స్వీట్లు పంచుతూ వేడుకల ను ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగానే ఉదయం నుంచి వివిధ ఆలయాలకు పిల్లపాలతో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిం చుకున్నారు. పట్టణంలోని లక్ష్మీ నర్సింహ స్వామి, శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, సోక్కయ్య గుట్టపై ఉన్న అ య్యప్ప స్వామి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.


నందిపేట జూడా చర్చిలో వినయ్‌రెడ్డిని సన్మానిస్తున్న పాస్టర్ సల్మాన్ జాషువా

నందిపేటలో..

నంది పేట, జనవరి 1: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయాగ్రామస్థులు నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. మండల కేంద్రంలోని జూడా చర్చ్‌లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ నాయకులు వినయ్‌రెడ్డి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వ హించారు. వినయ్‌రెడ్డిని జూడా చర్చ్ పాస్టర్ సాల్మన్ జాషువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు ఉన్నారు.

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan

15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above

17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh

18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above

19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian

20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above

21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above

22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above

23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE

24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels

25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above

26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above

27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these

28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26

29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these

30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)

31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these

32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana

33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above

34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank 4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana

37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above

38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above

39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these

40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభాపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారత దేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారత దేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్‌లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్ట ణాల్లో నివసిస్తున్నారు. మతపర మైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌలిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ఖచ్చితంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు

టిఆర్‌టి - 2017
పర్స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది దృఢంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్ల మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలల్లో డబుల్ షిఫ్టులను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగావకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

సదన్ విద్యార్థులు చదువుల్లో రాణించాలి

● అనాథ విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న ఇన్‌చార్జి కలెక్టర్ దంపతులు



అనాథ చిన్నారులతో న్యూ ఇయర్ కేక్ కట్ చేయిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ దంపతులు

డిచ్‌పల్లి, జనవరి 1: మండలంలోని మానవతసదన్ చిన్నారులు చక్కగా చదివి ఉన్నత స్థానాల్లో రాణించాలని, ఇందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం మానవతసదన్‌లోని అనాథ చిన్నారుల నడుమ కలెక్టర్ దంపతులు విద్యార్థులతో కేక్ కట్ చేయించి వారికి తినిపించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సభ్యులు సదన్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి అవసరాలు ఉన్న తీర్చేందుకు తాము సిద్ధమన్నారు. సదన్ విద్యార్థులందరూ చదువుల్లో రాణించి మంచి గుర్తింపు తేవాలన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో చదువుల తల్లి బాసర పుణ్యక్షేత్రంతో పాటు అశోక్‌సాగర్‌లను విద్యార్థుల కోరిక మేరకు తీసుకెళతామని పేర్కొన్నారు. విద్యార్థులంతా చదువుల్లో రాణించాలని సూచించారు. డిచ్‌పల్లి, బోధన్ మానవతసదన్‌లో ఉన్న చిన్నారులను విహారయాత్రకు తీసుకురావాలని పీడీ సుధాకర్‌రావును కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సదన్ కేర్ టేకర్ రమేష్, రమణరెడ్డి, ప్రతినిధులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రశేఖరరావుకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పోచారం



సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి పోచారం



ఎంపీ కవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్త

నిజామాబాద్ అర్బన్, జనవరి 1 : ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి పోచారం, ఆయన కుమారుడు భాస్కర్‌రెడ్డి తదితరులు సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సైతం సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే..

ఇందూరు, జనవరి 1: నూతన సంవత్సరంను పురస్కరించుకొని సోమవారం అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంపీ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో తెలంగాణ ప్రజలకు శుభాలు కలగాలని ఆకాక్షించారు..

నేటి నుంచి 6 వరకు బీఎస్ఎన్ఎల్ మెగామేళా

పెద్దబజార్, జనవరి1: ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు బీఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో మెగామేళా నిర్వహిస్తున్నట్లు సహాయక జనరల్ మేనేజర్ జి.జగ్రామ్ తెలిపారు. బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తృతం చేయడానికి ఈ మెగామేళా నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో పోస్టుపెయిడ్, ప్రీపెయిడ్‌లకు సంబంధించిన అన్ని వివరాలు తెలపడం జరుగుతుందన్నారు.

ఆనందోత్సాహాలతో న్యూ ఇయర్

- చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు

నిజామాబాద్ కల్చరల్, జనవరి 1: జిల్లా వ్యాప్తంగా న్యూఇయర్ వేడుకలు ఆనందోత్సాహాలతో వేడుకగా జరుపుకున్నారు. అర్ధరాత్రి ప్రారంభమైన న్యూ ఇయర్ వేడుకలు తెల్లవారు వరకు సాగాయి. ప్రధాన రోడ్లు, వీధులు, వ్యాపార సముదాయాల వద్ద న్యూఇయర్ శుభాకాంక్షలను ముగ్గులు, ఫ్లెక్సీలతో దర్శనమిచ్చాయి. ఉదయం నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ నోటిని తీపిచేసుకున్నారు. యువకులు స్నేహితులతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు వేడుకల్లో పాల్గొని యువకులకు మరింత జోష్‌ను నింపారు. బోధన్, వర్ని, నవీపేట, నందిపేట, బాల్కొండ, మోర్తాడ్, ఆర్మూర్, జక్రాన్‌పల్లి, సిరికొండ, డిచ్‌పల్లి తదితర ప్రాంతాల్లో వేడుకలతో సందడి వాతావరణం నెలకొంది.



టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం



సీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారులు

చర్చిల్లో నూతన సంవత్సర ప్రార్థనలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు ఉదయాన్నే చర్చికలు చేరుకొని బైబిల్ పఠనం, యేసు ప్రభువును కీర్తిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మధ్యాహ్నం వరకు ప్రార్థనలు చేసిన క్రైస్తవులు ఒకరినొకరు న్యూఇయర్ గ్రీటింగ్‌ను తెలుపుకున్నారు. స్వీట్‌లను పంచుకుంటూ వేడుకగా కొత్త సంవత్సరాన్ని జరుపుకున్నారు. పలుచర్చిల్లో క్రైస్తవులు కేక్‌లను కట్‌చేసి సంబరంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

నిర్మల హృదయ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ నిర్మల హృదయ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే చర్చిలకు చేరుకొని మాత మేరీ, యేసుప్రభువును తలుచుకుంటూ ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా నిర్మల హృదయ చర్చి ఫాదర్ షోరెడ్డి భక్తులనుద్దేశించి ప్రవచనం చేశారు. మేరిమాత, యేసుప్రభువు ఆశీస్సులతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించాలని భక్తులకు సూచించారు. భక్తులు యేసుప్రభువు చూపిన బాటలో నడుచుకోవాలని అన్నారు. చేదు జ్ఞాపకాలను వదిలి కొత్త తీపి జ్ఞాపకాలతో పరిశుద్ధమైన మనస్సుతో ఉత్సాహంగా ఆనందాలతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఉద్బోదించారు. నూతన సంవత్సరం రోజున భగవంతుని సన్నిదిలో గడపడం అదృష్టంగా భావించాలని సందేశానిచ్చారు. అనంతరం భక్తులకు మేరిమాత, యేసుప్రూభువును కీర్తిస్తూ భక్తిపాటలను ఆలపించారు. భక్తులు ఒకరినొకరు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్లోరియల్స్ చర్చి, సీఎస్ఐ చర్చి, గాయత్రీనగర్ చర్చి, ఆనంద్‌నగర్ చర్చి, సూర్యనగర్ చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు.

టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్: టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సోమవారం టీఎన్‌జీవోస్ కార్యాలయంలో అధ్యక్షుడు అలుక కిషన్, కార్యదర్శి సతీష్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం టీఎన్‌జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులను, నాయకులను వివిధ శాఖల ఉద్యోగులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్‌జీవోస్ నగర అధ్యక్షుడు సుమన్ పుష్పగుచ్చాన్ని ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులను కలిసిన వారిలో జిల్లా నాల్గో తరగతి ఉద్యోగులు అసోసియేషన్, ఆర్ అండ్‌బీ ఉద్యోగుల శాఖ వారు ఉన్నారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు అలుక కిషన్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం సభ్యులు అమృత్, టీఎన్‌జీవోస్ నాయకులు సుధాకర్, సత్యనారాయణ, నారాయణరెడ్డి, కార్తీక్ , వివిధ శాఖల ఉద్యోగులు రాంజీ, విశాల్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

పలువురికి శుభాకాంక్షలు తెలిపిన స్నేహ సొసైటీ చిన్నారులు

ఇందూరు: స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న అంధుల, మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులు సోమవారం పలువురు జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ కార్యదర్శి సిద్ధయ్య ఆధ్వర్యంలో అంధ, మానసిక విద్యార్థులు ముందుగా మేయర్ ఆకుల సుజాత, ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, సీపీ కార్తికేయలను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంస్థ కార్యాలయంలో సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

జిల్లాలో మూతపడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించాలి

- న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు భాస్కర్

పెద్దబజార్, జనవరి 1: జిల్లాలో మూతపడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బి.భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని గాజుల్‌పేట్‌లో గల సీపీఐ (ఎంఎల్) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే జిల్లాలో ఉన్న చక్కెర పరిశ్రమలకు పూర్వవైభవం కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వ పెద్దలు నేడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటు యాజమాన్యం లేఆఫ్ చేసి రెండు సంవత్సరాలు దాటినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లాలో మూతపడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించి, జిల్లా అభివృద్ధి తోడ్పాటునందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.గంగారెడ్డి, గుమ్ముల గంగాధర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బండి అభిలాష్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వరదయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాస్కర్

'బహుజనులపై దాడులను వ్యతిరేకించాలి'



మాట్లాడుతున్న పెంట నరహరి

పెద్దబజార్, జనవరి1: బహుజనుల మీద దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, అవమానాలు, హత్యలు పెరిగిపోతున్నాయని బహుజన విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ పెంట నరహరి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన ఉద్యమ పోరుకెరటం ప్రొఫెసరు సురేపల్లి సుజాతపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని, దాడిని వ్యతిరేకిద్దామన్నారు. బహుజనుల మీద జరుగుతున్న కులతత్వ మతతత్వ దాడులను వ్యతిరేకిద్దా మన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచి ఎస్సీ, ఎస్టీల మీద జరిగిన నేరాల సంఖ్య పెరి గిందన్నారు. యేటా ఎనిమిది శాతం ఈనేరాలు పెరిగాయని రాష్ట్ర డీజీపీ సమర్పించిన నివేదిక తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో బహుజన విద్యా వంతుల వేదిక జిల్లా సలహాదారులు ప్రతాప్ యాట, దళిత ఐక్య సం ఘటన జిల్లా అధ్యక్షుడు గం గాధర్, ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాజన్న, డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతన్, కేఎన్ పీఎస్ జిల్లా కన్వీనర్ లక్కం ప్రభాకర్, సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సం ఘం మైఖేల్, సీఎల్‌సీ జిల్లా ఉపాధ్యక్షుడు కొంగాల శ్రీనివాస్‌రావు, ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దండి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు రగ్గుల పంపిణీ

ఇందూరు, జనవరి1: పండుగల పేర డబ్బులు వృథా చేయకుండా అనాథలను, నిరుపేదలను ఆదుకోవాలనే సదుద్దేశంతో తమ సంస్థ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ తంగళ్లపల్లి శ్రీనివాసచారి అన్నారు. సోమవారం శ్రీరామస్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని చలి తీవ్రతతో బాధపడుతూ రోడ్డుపక్కన జీవనం సాగించే అనాథలకు బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం పేర వేలాది రూపాయలు యువత జల్సాలకు ఖర్చు చేయకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలను, అనాథలను ఆదుకోవాలని సూచించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ పండుగకు ఏదో ఒక సేవా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సభ్యులందరి, దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం నగరంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు చికిత్స కోసం వచ్చిన సుదూర ప్రాంతాల వారికి రోడ్డుపక్కన జీవనం సాగించే వారికి బ్లాం కెట్లను సేవా సంస్థ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రామ్మోహన్, సతీష్, నగేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, గోవింద్, రాజేశ్వర్, యాదగిరి, అల్లాడి సురేష్ పాల్గొన్నారు.



బ్లాంకెట్లు అందజేస్తున్న దృశ్యం

సిరికొండలో చెక్కుల పంపిణీ

సిరికొండ, జనవరి1: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను సిరికొండలో ఎంపీపీ బోయిడి మంజుల ప్రకాష్ సోమవారం పంపిణీ చేశారు. సిరికొండలో రాజేందర్, హుస్సేన్‌నగర్‌లో సాయవ్వ, పందిమడుగు గ్రామానికి చెందిన ఒకరికి ఎంపీపీ చెక్కులను అందజేశారు.



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



తెలంగాణ గంగపుత్ర సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బాజిరెడ్డి



ఇందల్వాయిలో జాతీయ రహదారిపై కేక్‌కట్ చేస్తున్న ఎస్సై



నూతన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వరకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబసభ్యుల మధ్య వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం రూరల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలు, పార్టీ శ్రేణులు బాజిరెడ్డి నివాసానికి వచ్చి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గంగపుత్ర సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బాజిరెడ్డి ఆవిష్కరించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి: 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌కు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ, నర్సయ్య, లింగం, అంజయ్య, హరికిషన్, లక్ష్మినర్సయ్య, నయీం, సురేష్ తదితరులు ఉన్నారు.

..జాతీయ రహదారిపై ఎస్సై

2018 సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ సోమవారం అర్ధరాత్రి 12.01 నిమిషాలకు ఇందల్వాయి జాతీయ రహదారిపై టోల్‌గేట్ వద్ద ఎస్సై రాజశేఖర్ నూతన సంవత్సర వేడుకల కేక్‌ను కట్ చేశారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలను గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. 2018 నూతన సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు.

కార్యకర్తల మధ్య ఎమ్మెల్సీ నూతన సంవత్సర సంబరాలు

మోపాల్: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం తన నివాసంలో ఎమ్మెల్సీ భూపతి రెడ్డి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల మధ్య కేక్‌కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్య క్షుడు కవిత లక్ష్మణ్, ఎంపీటీసీలు సుభాష్, మహమూద్, వెంకట్‌రాం, రవీందర్, రాజలింగం, లక్ష్మణ్, సాయన్న, జనార్ధన్, గంగాధర్, నారాగౌడ్, పోశెట్టి, రవి పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

ధర్పల్లి: మండలంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని కేక్ కటింగ్‌లు చేశారు. సోమవారం మండలంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేను టీఆర్ఎస్ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ధర్పల్లి ఎంపీపీ ఇమ్మడి గోపి, పార్టీ మండల అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, ధర్పల్లి సింగిల్‌విండో చైర్మన్ కిశోర్‌రెడ్డి, ఎంపీటీసీ సుజావుద్దీన్, టీఆర్ఎస్ నాయకులు రాజ్‌పాల్, ఉపసర్పంచ్ బద్దం, చిన్నగంగారెడ్డి, రవి, గోవింద్‌పల్లి సర్పంచ్ సుమలత రవి ఉన్నారు.

ఇంటర్వ్యూ

12 గ్రామాల్లో భూ ప్రక్షాళన పూర్తి



రమేష్, తహసీల్దార్, ధర్పల్లి

ఆంధ్రజ్యోతి: మండలంలో భూప్రక్షాళన ఎంతవరకు జరిగింది?

తహసీల్దార్: మండలంలోని 12 గ్రామాల్లో భూ ప్రక్షాళన పూర్తయింది. రెండు టీమ్‌లుగా విడిపోయి భూప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టాం. రైతుల నుంచి మం చి స్పందన లభిస్తుంది.

ఆంధ్రజ్యోతి: మండలంలో ప్రభుత్వ భూములు ఎన్ని వేల ఎకరాల వరకు ఉన్నాయి?

తహసీల్దార్: మండలంలోని 12 గ్రామాల్లో దాదాపు 4500 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని గుర్తించాం.

ఆంధ్రజ్యోతి: అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేస్తున్నారా?

తహసీల్దార్: 2007 జనవరి 29లోపు పొజిషన్‌లో ఉన్న భూములను మాత్రమే రెగ్యులరైజ్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రెగ్యులరైజేషన్‌కు సంబంధించి ఏమైనా నిబంధనలను ఉన్నాయా?

తహసీల్దార్: రెగ్యులరైజ్‌కు సంబంధించి బిలో పవార్టిలైన్‌లో ఉన్నవారితో పా టు భూమిలేని నిరుపేదలకు రెగ్యులరైజ్ చేసేందుకు వీలు కల్పిస్తున్నాం. మరిన్ని వివరాలకు తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలి.

ఆంధ్రజ్యోతి: బయోమెట్రిక్ విధానం వల్ల ఎంతమేరకు అక్రమాలు తగ్గాయి?

తహసీల్దార్: బయోమెట్రిక్ విధానం వల్ల అర్హులు మాత్రమే రేషన్ షాపులో సరుకులు తీసుకునేందుకు వస్తున్నారు. దాదాపు ఒక్కో రేషన్ షాపులో 10 నుంచి 30 శాతం మేర బియ్యం మిగులు కనబడుతుంది.

(ధర్పల్లి, జనవరి 1)

రేపటి నుంచి గ్రామ సభలు

జక్రాన్‌పల్లి, జనవరి 1: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 3 నుంచి 8వ తేది వరకు గ్రామ సభలను నిర్వహించాలని ఈవోపీఆర్‌డి శాంతికుమార్ తెలిపారు. 3న కేశ్‌పల్లి, మనోహరబాద్, 4న అర్గుల్, బ్రాహ్మణ్‌పల్లి, కలిగోట్, పడకల్, పుప్పాలపల్లి, 5న చింతలూరు, కొలిప్యాక్, మునిపల్లి, నారాయణపేట్, 6న లక్ష్మాపూర్, సికింద్రాపూర్, తొర్లికొండ, 8న జక్రాన్‌పల్లిలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కంపుకొడుతున్న మండల పరిషత్ మూత్రశాలలు

- మూత్రం చేయడానికి భయపడుతున్న గ్రామీణులు



నిజామాబాద్ ఎంపీపీ కార్యాలయం..



అపరిశుభ్రంగా మారిన మూత్రశాలలు

మోపాల్, జనవరి1: గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నపుడే మనిషి ఆరోగ్యవంతంగా ఉంటాడని చెప్పి అందువల్ల కార్యాలయాల్లో మూత్రశాలలు నెలల తరబడి కంపు కొడుతున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని గ్రామీణ ప్రజలు మండిపడుతున్నారు. నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న నిజామాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మూత్రశాలల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఇదే కార్యాలయంలోని మీటింగ్‌హాల్లో రెండు, మూడుసార్లు సమావేశాలను నిర్వహిస్తారు. సమావేశాలకు గ్రామీణ మహిళలతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు వస్తుపోతుంటారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న మూత్రశాలల దుర్వాసన కంపుకోడుతున్న ఇందులో మూత్రం చేయడానికి ఇటు మహిళలు, ప్రజాప్రతినిధులు భయపడుతున్నారు. దేశ వ్యాప్తంగా స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పడమే తప్ప కార్యాలయాల్లో ఉన్న మూత్రశాలలను పరిశుభ్రంగా ఉంచడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇకపోతే అధికారులు, ఎంపీపీ ఉండే వారి మూత్రశాలలను శుభ్రంగా ఉంటుతున్నారే తప్ప ఇతరులు పోయే మూత్రశాలలను శుభ్రంగా ఉంచడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, సర్పంచ్ మూత్రశాలలను శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

గిరిజనుల భూములను కాపాడండి సారూ

- ఎమ్మెల్యే బాజిరెడ్డికి వినతి

మోపాల్, జనవరి 1: మండలంలోని ఎల్లమ్మ కుంట సమీపంలో సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను కాపాడాలని సోమవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు గిరిజనులు వినతిపత్రాన్ని సమర్పించారు. తాము సాగు చేసుకుంటున్న భూమి ఫారెస్టు శాఖదని హద్దు వేసి పోతున్నారని గిరిజనులు ఎమ్మెల్యేకు వివరించారు. ఎన్నో సంవత్సరాల నుంచి భూమిని సాగు చేసుకొని బతుకుతున్నామని వారు పేర్కొన్నారు. ఇప్పుడు ఫారెస్టు శాఖ అధికారులు వచ్చి తమ భూమిలో ఎలాంటి సాగు చేయవద్దని చెబుతున్నారన్నారు. అంతా నిరుపేద గిరిజనులే సాగు చేస్తున్నారని సర్పంచ్ సంజీవ్‌గౌడ్ ఆధ్వర్యంలో గిరిజనులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఎలాగైనా తమ భూములను రక్షించాలని కోరారు.

పదవీ విరమణ ఓ అపురూప ఘట్టం: కమాండెంట్ సాంబయ్య

డిచ్‌పల్లి, జనవరి 1: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని పదవీ విరమణ ఓ అపురూప ఘట్టమని తెలంగాణ 7వ పోలీసు బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య అన్నారు. సోమవారం రాత్రి తెలంగాణ బెటాలియన్‌లో పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ రమేష్, రాజేశ్వర్‌ల పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన జవాన్లు సమాజ సేవ కోసం తనవంతు సహకారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రమణ, దేవీదాస్, సంజయ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కేసీఆర్ ఆశయం: టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యంరెడ్డి

మోపాల్, జనవరి1: రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని మోపాల్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామ ముత్యంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బోర్గాం(పి) గ్రామంలో రైతు వ్యవసాయ పొలాల్లో మోటార్లకు ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తీసివేసి విద్యుత్ అధికారులకు అందజేశారు. సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటును సరఫరా చేస్తానని చెప్పడంతో రైతుల్లో సంతోషం పెరిగిందని ఈగ శ్రీనివాస్‌రెడ్డి, సాయిరెడ్డి, గుత్ప రఘు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ ముత్యంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్గాం(పి) టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుత్ప రఘు, అభిలాష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్సారెడి ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కోటగిరి, జనవరి 01: మండలంలోని హెగ్డోలి, తిరుమలాపూర్ గ్రామాల్లో సోమవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను జడ్పీటీసీ శంకర్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు తప్పకుండా పశువులకు గాలికుంటు టీకాలను వేయాలని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బశవ్వ, వైద్యాధికారి కిరణ్ దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో సీఎం కేసీఆర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం

బోధన్, జనవరి 01 : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ ఎల్లం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నేతలు అబీద్ సోఫి, వెంకటేశ్వరరావు దేశాయ్, గుమ్ముల అశోక్‌రెడ్డి, శ్యాంరావు, కొట్టూరి నర్సింలు, కరీం, గంగాధర్ గౌడ్, ధూప్‌సింగ్, మహెముద్ పాల్గొన్నారు.

సాలూర, ఊట్‌పల్లిలో...

బోధన్‌రూరల్, జనవరి 01: మండలంలోని సాలూర, ఊట్‌పల్లిలలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటాలకు టీఆర్ఎస్ నేతలు క్షీరాభిషేకం నిర్వహించారు. రైతులకు 24గంటల కరెంటు ఇవ్వడం దేశంలోనే సాహసోపేతమైన నిర్ణయమని మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ బుద్ధ రాజేశ్వర్ అన్నారు. సాలూర సబ్ స్టేషన్ ఆవరణలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి ట్రాన్స్‌కో సిబ్బందిని సన్మానించారు. ఊట్‌పల్లిలో టీఆర్ఎస్ నేతలు క్షీరాభిషేకం చేశారు. మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి షకీల్, కెజి గంగారాం, మాణిక్, దత్తు, డిస్కో సాయిలు, సున్నం వీరయ్య, రాజేశ్వర్ పటేల్, హన్మండ్లు, ఖదీర్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

నవీపేటలో...

నవీపేట, జనవరి 01: నవీపేట సొసైటీ ఆవరణలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న , వైస్ చైర్మన్ నర్సింలు యాదవ్, రాంపూర్ సర్పంచ్ అల్లం రమేష్, ఉమర్, అల్తాఫ్‌వుద్దీన్, పోతన్న, రుక్మయ్య, చిన్నయ్య, భీంరావు తదితరులు పాల్గన్నారు.


సాలూరలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం


కోటగిరిలో ..

రెంజల్‌లో...

రెంజల్, జనవరి 01 : మండల కేంద్రంలో వ్యవసాయ బోరుమోటారు వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమ్‌రెడ్డి , నాయకులు ధనంజయ్, మహ్మద్‌రఫీ, ఎకార్‌పాషా, అఖిల్ బేగ్, కాశం సాయిలు, మౌలనా, రమేష్, రాము, సుభాష్, గౌస్ , గ్రామస్థులు ఉన్నారు.

కోటగిరిలో...

కోటగిరి, జనవరి 01: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్, ఎంపీపీ సులోచన, ఏఎంసీ చైర్మన్ శంకర్‌పటేల్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రావు, సర్పంచ్ స్వరూప, విండో ఉపాధ్యక్షుడు సిద్ధు, విజయ్ పటేల్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎజాజ్‌ఖాన్, మండల రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ కొల్లూరు కిషోర్, గంగాధర్ దేశాయ్, అరవింద్, పత్తిలక్ష్మణ్, సైదయ్య తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

మండలంలో రూ. కోటిన్నర విద్యుత్ బకాయిలున్నాయి


జాకీర్ అలీ,
ట్రాన్స్‌కో ఏఈ, కోటగిరి

ఆంధ్రజ్యోతి : మండలంలో వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారా?

ఏఈ: మండలంలో ఆదివారం రాత్రి నుంచి వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను నిరాటంకంగా అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. ఇప్పటికే మండలంలోని ఏడు సబ్‌స్టేషన్ల ద్వారా ప్రయోగాత్మకంగా విద్యుత్ సరఫరాను పరిశీలించాం. విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేవు.

ఆంధ్రజ్యోతి: మండలంలో విద్యుత్ బకాయిలు ఎంత వరకు ఉన్నాయి. రికవరీ ఎలా ఉంది?

ఏఈ: మండలంలో గ్రామ పంచాయతీల వారీగా రూ.కోటిన్నర విద్యుత్ బకాయిలున్నాయి. గ్రామ పంచాయతీ ద్వారా రావాల్సిన బకాయిలు సకాలంలో రావడం లేదు. విద్యుత్ బకాయిలు చెల్లించాలని సర్పంచులను కోరాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో సబ్‌స్టేషన్లు ఎన్ని ఉన్నాయి. ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి?

ఏఈ: మండలంలో ఏడు సబ్‌స్టేషన్లున్నాయి. మండలంలో మూడు లైన్‌మెన్, ఎనిమిది అసిస్టెంట్ లైన్‌మెన్, పది జేఎల్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఆయా గ్రామాల్లో విద్యుత్ లైన్ల సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తున్నారు?

ఏఈ: మండల కేంద్రంలో పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశాం. మిగిలిన గ్రామాల్లోనూ కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ లైన్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.

-కోటగిరి, డిసెంబరు 31

'ముదిరాజ్‌లు ఓట్లేసే యంత్రాలుగా ఉండొద్దు'

ఎడపల్లి, జనవరి 01 : ముదిరాజ్‌లు ఎన్నికలు వచ్చినప్పుడే ఓట్లేసే యంత్రాలుగా కొనసాగుతున్న విధానానికి స్వస్తి పలకాలని, అన్ని రంగాల్లో ముందుండి చైతన్యమై ఉద్యమించైనా హక్కులు సాదించుకుందామని నిజామాబాద్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి గోపి అన్నారు. సోమవారం మండలంలోని కుర్నాపల్లిలో జరిగిన ఆత్మగౌరవ సభలో అయన మాట్లాడారు. అంతకుముందు ఎడపల్లి నుంచి కుర్నాపల్లి వరకు బైక్ ర్యాలీగా వచ్చి గ్రామంలోని పెద్దమ్మ అలయం వద్ద పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం వారిని కుర్నాపల్లి గ్రామ ముదిరాజ్ కమిటీ అధ్యక్షుడు కృష్ణ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 5 లక్షల 52 వేల జనాభా కలిగిన ముదిరాజ్‌లు ఇప్పటివరకు చాలా కోల్పోయారని, ఇప్పుడిప్పుడే అసెంబ్లీలో కేసీఆర్ ప్రకటనతో చేపలు, చెరువులపై దృష్టి కేంద్రీకరించామన్నారు. అయితే కింది స్థాయిలో ఉన్న కొన్ని సమస్యలతో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగకుండా అడ్డుకుంటున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో జి ల్లా ఉపాధ్యక్షుడు నర్సింలు, బోధన్ డివిజన్ అధ్యక్షుడు ఆత్మేల శ్రీనివాస్, మండలాల అధ్యక్షులు గంగాప్రసాద్, వంకాల లక్ష్మణ్, నాగరాజ్, బోధన్ కౌన్సిలర్ ధర్మపురి, రాములు, గంగాధర్, కుర్నాపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, వివిధ మండలాల, గ్రామాల కులసభ్యులు హాజరయ్యారు.


కుర్నాపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న గోపి

వృద్ధాశ్రమానికి మ్యాట్రిక్స్ విరాళం

వర్ని, జనవరి 01: మండలంలోని చింతకుంట గ్రామంలో గల అనాథ వృద్ధాశ్రమానికి సోమవారం మ్యాట్రిక్స్ పాఠశాల విద్యార్థులు రూ.17,500 విరాళం అందించారు. ఈ సందర్భంగా అనాథ వృద్ధులకు విద్యార్థులు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మోహన్, బాల గంగాధర్, మ్యాట్రిక్స్ ప్రిన్సి పాల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

నవీపేట, జనవరి 01 : మండల కేంద్రానికి చెందిన దాసరి వేదశ్రీ (8)అనే బాలిక సోమవారం ఉదయం చికిత్స పొందుతూ హైదరాబాదులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న వేదశ్రీకి గత నవంబరు నెలలో రెండు కిడ్నీలు చెడిపోవడంతో హైదరాబాదులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. సుమారు ఆరు లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేసినప్పటికీ వేదశ్రీ సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. వేదశ్రీ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

నేడు యాదవుల సమావేశం

రెంజల్, జనవరి 01: మండల కేంద్రంలో మంగళవారం యాదవుల మండ ల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు యాదవ కమిటీ అధ్యక్షుడు లింగన్నయాదవ్ సోమవారం తెలిపారు.

గాంధీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

బోధన్‌రూరల్, జనవరి 01: మండలంలోని బెల్లాల్ గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటు కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారని, త్వరలోనే ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, నాగరాజు, నాగులు, నర్సయ్య, వెంకటి, ఖమురొద్దీన్, రాము, అంజయ్య, గ్రామస్థులున్నారు.

'మోదీ సేవలను గుర్తించి బీజేపీలో చేరుతున్నారు'

రెంజల్, జనవరి 01: దేశ ప్రధాని నరేంద్ర మోదీ సేవలను గుర్తించి బీజేపీ లో చేరుతున్నట్లు బీజేపీ జాతీయ కౌన్సిలర్ సభ్యుడు నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో పలువురు యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని కేంద్ర ప్రభుత్వ డబ్బులతోనే కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్ గౌడ్, సాయికుమార్, విఘ్నేష్, కృష్ణ, మురళి, సురేష్, కళ్యాణ్, అర్జున్, రాజేందర్, రామారావు తదితరులున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మేక సంతోష్, హన్మండ్లు, బుజ్జి ఉన్నారు.


బీజేపీలో చేరుతున్న యువకులు

కస్తూర్బాలో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

బోధన్, జనవరి 01: బోధన్ మండలం అమ్దాపూర్ శివారులోని కస్తూరిబా పాఠశాల టలో సోమవారం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్లు, పెన్నులు ఇతర సామాగ్రిని ఎస్ఐ అశోక్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అమెరికా న్యూ జెర్సీలోని అప్యూలెంట్ సాఫ్ట్ సంస్థ తరపున సీఈవో పవన్ రాజ ఈ సామాగ్రిని అందజేశారు. పేద విద్యార్థులకు చేయూతను అందిం చేం దుకు ముందుకు రావడం అభినందనీయమని ప్రతి ఒక్కరు సేవ గుణాన్ని అలవర్చుకోవాలని ఎస్ఐ అశోక్‌రెడ్డి సూచించారు.

గరుడ వాహనంపై విహరించిన శ్రీనివాసుడు

నిజామాబాద్ కల్చరల్, జనవరి 1: కలియుగ ప్రత్యక్షదైవం అయిన శ్రీనివాసుడు సోమవారం పౌర్ణమిని పురస్కరించుకుని గరుడ వాహనంపై విహరించాడు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీనివాసుడు గరుడ వాహనంపై ఆలయ మాడ వీధుల గుండా ఊరేగాడు. వేద పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య శ్రీనివాసుడిని భక్తులు గరుడ వాహనంపై ఊరేగిస్తుండగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.

రోడ్లపైనే కూరగాయల విక్రయాలు

● తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య ● అమలుకాని ఎమ్మెల్యే సూచనలు

ఖిల్లా, జనవరి1: కూరగాయల వ్యాపారులు రోడ్లపైనే యధేచ్ఛగా కూరగాయలు విక్రయిస్తున్నారు. రోడ్లపై కూరగాయలు అమ్మడం వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రధానంగా నగరంలోని వీక్లీబజార్‌లో ఉదయం, సాయంత్రం కూరగాయల అమ్మకాలు జరగడం వల్ల మరీ రద్దీగా ఉంటుంది. నగరంలో ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అర్బన్ ఎమ్మెల్యే నగరంలోని పలు ప్రాంతాలను ఇటీవలే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాల్లో రైతులు, చిరు వ్యాపారులు కూరగాయలను రోడ్లపైనే పెట్టుకుని అమ్మడాన్ని ఆయన పరిశీలించారు. దీంతో రోడ్లపై కూరగాయల విక్రయాలు జరుగకుండా రైతు బజార్లను ఆధునీకరిస్తామని చెప్పారు. నగరంలో రోడ్లపై కూరగాయలు అమ్మడం వల్ల



రోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తున్న దృశ్యం

తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్‌ను నివారించేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త రెండు వారాల క్రితం నగరంలోని రైతు బజార్లు, పాత గంజ్ (గాంధీగంజ్) వీక్లీ బజారుల్లో పర్యటించారు. అక్కడి వసతులపై ఆరా తీశారు. రిటైల్ వ్యాపారులు కూరగాయలను అమ్మేందుకు ఎందుకు రావడం లేదన్న విషయాలను తెలుసుకున్నారు. నగరంలోని రైతు బజార్లను వారం రోజులలోపు ఆధునీకరిస్తామని చెప్పారు. రోడ్లపై కూరగాయల విక్రయాలు జరగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఇదే విషయమై నగరపాలక సంస్థ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో సంప్రదించి అందరి సమన్వయంతో నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఎమ్మెల్యే చెప్పి వారం రోజులు గడచి నా ఇంత వరకు సంబంధితశాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయలేదు. ఎమ్మెల్యే చర్యలు తీసుకోకపోవడంతో యధారాజ తధాప్రజ అన్నచందంగా చిరు వ్యాపారులు కూరగాయలను రోడ్లపైనే విక్రయాలు సాగిస్తున్నారు. గాంధీగంజ్‌లో హోల్‌సేల్ వ్యాపారంను కొత్త మార్కెట్‌కు తరలించడం వల్ల అక్కడ చిల్లర కూరగాయల వ్యాపారాలు మాత్రమే జరుగుతున్నాయి. పల్లెల నుంచి కూరగాయలు విక్రయించేందుకు వచ్చే రైతులు మాత్రం గాంధీగంజ్ బయట గోదాం రోడ్డు ప్రాంతంలో రోడ్లపై కూరగాయలు అమ్ముతున్నారు. అదేవిధంగా వీక్లీ బజార్ తిరుమల థియేటర్ చౌరస్తా వద్ద భూగర్భ పనులు జరుగుతున్న అమ్మకాలు మాత్రం మానలేదు. చౌరస్తా మధ్యలో పెద్ద గుంత తీసిన గుంతచుట్టూ రైతులు కూర్చుని కూరగాయలు అమ్ముతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో రద్దీ మరింత పెరిగి తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని రోడ్లపై కూరగాయలు విక్రయించకుండ పర్యవేక్షించాలని నగర ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా వీక్లీబజార్ ప్రాంతంలో ఓ ప్రైవేటు పాఠశాల కొనసాగుతుంది. ఆ పాఠశాలకు వచ్చే విద్యార్థులు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. పాఠశాలకు విద్యార్థులు వచ్చే సమయంలో, ఇళ్లకు వెళ్లే సమయంలో రద్దీగా మారుతుంది. అయినప్పటికీ సంబంధిత అధికారుల్లో మార్పు రావడం లేదు. పైగా ఎమ్మెల్యే సైతం పర్యటించి చేతులు దులుపుకున్నారే కాని దానిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నగరంలో రోడ్లపై కూరగాయలు విక్రయించకుండా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

జర దేఖో..


అస్తవ్యస్తంగా వాహనాల పార్కింగ్

'వాసవీ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి'


వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్ కార్యవర్గం ఇదే..

ఇందూరు, జనవరి 1: వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు ఇరుకుల వీరేశం అన్నారు. సోమవారం నగరంలోని పెద్ద రామమందిరంలో వాసవీ క్లబ్ సీనియర్ సిటిజన్, వాసవీక్లబ్ వనిత ఇందూరు క్లబ్‌ల కార్యవర్గ నియామక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇరుకుల వీరేశం మాట్లాడుతూ క్లబ్‌ల ద్వారా లక్ష పెన్నులు పంపిణీ చేయడానికి నిర్ణయించడం అభినందనీయమన్నారు. వాసవీ సీనియర్ సిటిజన్ క్లబ్ అధ్యక్షుడిగా తాటి వీరేశం, ఉపాధ్యక్షులుగా బాలేశం, అంజయ్య, జగదయ్య, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి గంగాధర్, కోశాధికారిగా నర్సింలు, తదితర కార్యవర్గాన్ని ప్రకటించారు. వాసవివనిత క్లబ్ ఇందూరు అధ్యక్షురాలిగా కాపర్తి సద్గుణ, కార్య దర్శిగా తాటి సాధన, కోశాధికారిగా బాశెట్టి అఖిల, తదితర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు విశ్వనాథం శ్రీనివాస్, బాల్ నర్సింలు, రమేష్, మాదాని శ్రీధర్, లింగయ్య, రఘునంగమేశ్వర్, నాగేశ్వర్, శ్రీనివాస్, మూడ నాగభూషణం, లక్ష్మీపతి, గాలి నాగరాజు, రంగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఇదే..

ఇందూరు, జనవరి 1: వాసవిక్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గాన్ని సోమవారం సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిక్కుమల్ల, నవీన్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చెన్న శ్రీనివాస్, కోశాధికారిగా బొందుగుల శ్రావణ్‌లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ విశ్వనాథం శ్రీనివాస్, ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల వీరేశం, ప్రతినిధులు కొక్కొండ లక్ష్మీపతి, రమేష్, నాగరాజు, శ్రీధర్, శ్రీనివాస్, కవిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

'బహుజన రాజ్యస్థాపనకు ఉద్యమించాలి'

ఖిల్లా, జనవరి 1: రెండు వందల సంవత్సరాల క్రితం 1818 జనవరి 1న అగ్రకుల బ్రాహ్మణ రాజ్యంపై అనగారిన కులాల సైన్యం చేసిన యుద్ధంలో మరణించిన 22మంది భీమా కోరేగావ్ అమరుల స్ఫూర్తితో బహుజన రాజ్యస్థాపనకు ఉద్యమించాలని ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండి వెంకట్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు ముత్యాల శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన భీమా కోరేగావ్ అమర వీరుల సంస్మరణ సభలో పలువురు వక్తలు మాట్లాడారు. 200ల సంవత్సరాల క్రితం దేశంలో జరిగిన గొప్ప, దళిత, బక్క కులాల యుద్ధాన్ని చరిత్రకు తెలియకుండా చేసిన అగ్రకుల ఆధిపత్యవర్గ సూడో, బ్రాహ్మణ, మనువాద, మేధావుల కుట్రలో భాగమే అన్నారు. అనంతరం కవి, రచయిత సీహెచ్ మధు మాట్లాడుతూ నా 40 ఏళ్ల రచయిత జీ వితంలో కోరేగావ్ అమర వీరుల చరిత్ర తెలుసుకోలేకపోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. ఈ సంస్మరణ సభలో బహుజన విద్యావంతుల వేదిక జిల్లా నా యకులు పెంటయ్య, కుల నిర్మూలన సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రభాకర్, బీఎస్పీ నాయకులు ఎడ్ల రాము, ఎంబీసీ నాయకులు బి.గంగాధర్, సత్యనారాయణ, అనిల్‌కుమార్, వెంకటేష్, శ్రీనివాస్, ప్రతాప్ పాల్గొన్నారు.

శివాలయాల్లో భక్తి శ్రద్ధలతో ఆరుద్ర, నక్షత్ర పూజలు


కంఠేశ్వర్‌లో భక్తుల సందడి

నిజామాబాద్ కల్చరల్, జనవరి 1: శివునికి ప్రీతికరమైన ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయాల్లో శివలింగానికి భక్తులు పంచామృతాలతో అభిషేకించారు. స్వామికి అష్టోత్తర నామాలతో బిల్వార్చన, పుష్పార్చనను జరిపారు. పలు శివాలయాల్లో పార్థివ లింగపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే శివాలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని స్వామికి భక్తిప్రపత్తులతో పూజ కార్యక్రమాలు చేశారు. నీలకంఠేశ్వర ఆలయం, శంభులింగేశ్వర ఆలయం, ఉమామహేశ్వర ఆలయం, నగరేశ్వర ఆలయం, మనోకామేశ్వర ఆలయం, భీమరాయ శివాలయం తదితర ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి.

'రేపటి ధర్నాను జయప్రదం చేయండి'

పెద్దబజార్, జనవరి 1: ఈనెల 3న కలెక్టర్ కార్యాలయం వద్ద జీవనభృతికి ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నూర్జహాన్ అన్నారు. సోమవారం నగరంలోని నామ్‌దేవ్‌వాడలోగల సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలన్నారు. జిల్లాలో వేలాది మంది బీడీ కార్మికులు ఉన్నారని బీడీ పరిశ్రమను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం స్వయాన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతీ బీడీ కార్మికుడికి జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ప్యాకింగ్ కార్మికుల నోటికాడి తిండి గుంజు కోవడం ప్రభుత్వానికి తగదన్నారు. వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ ప్యాకింగ్, చాటన్, బట్టి, టేకేదారులు, బీడీకార్మికులకు జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ.గంగాధర్, బీడీ కార్మికురాలు సునీత, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దబజార్,జనవరి 1: నగరంలోని కోటగల్లిలో గల మార్కండేయ మందిరంలో సోమవారం భారతీయ జనతా పార్టీ క్యాలెండర్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన (2018) సంవత్సరం వచ్చినందున రాబోయే రోజుల్లో ప్రజలందరు భగవంతుని ఆశీర్వాదంతో బాగుండాలని కోరుకుంటున్నానన్నారు. ఇక కేంద్రంలో మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారం చేపట్టాక పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని దీంతో దేశంలోని అన్ని రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఇక నగరంలోని 14వ డివిజన్‌లో ఉన్న కోటగల్లిలో బీజేపీ బలంగా ఉందని రాబోయే ఎన్నికలలోపు అన్ని డివిజన్‌లలో బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లతదేవేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు అంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజు, ఆకుల శ్రీనివాస్, నర్సింగ్, దొంతుల రవి, కిరణ్‌కుమార్, పల్నాటి గంగాధర్ పాల్గొన్నారు.


బీజేపీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు